
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం 16
మంగళవారం 29 ఆగస్టు 2017



గ్రానైట్ వ్యాపారుల
దీక్ష విరమణ

- జీఎస్టీని తగ్గించేందుకు కృషి చేస్తామని బీజేపీ నేతల హామీ
- శిబిరాన్ని సందర్శించిన బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్

16



నిమ్మరసమిచ్చి దీక్షలను విరమింపజేస్తున్న వద్దిరాజు రవిచంద్ర, బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్

శిథిలమవుతున్న
చదువుల అడ్డా



శిథిలమైన జిల్లా గ్రంథాలయ భవనం

- జిల్లాలో అస్తవ్యస్తంగా గ్రంథాలయాలు
- సెస్‌ను మింగేస్తున్న స్థానిక సంస్థలు
- ఇరు జిల్లాల్లో రూ.8.6కోట్ల బకాయిలు
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- రెగ్యులర్ ఉద్యోగులు 34మంది మాత్రమే

అదో చదువుల అడ్డా.. విద్యార్థులు నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా పఠనంపై ఆసక్తి కలిగిన ప్రతీ ఒక్కరినీ ఆకర్షించే విజ్ఞాన గని.. 'మేథ'ను పెంచి సమాజాన్ని సన్మార్గంలో నడిపించే దేవాలయమే.. 'గ్రంథాలయం'. అలాంటి విజ్ఞాన కేంద్రాలు జిల్లాలో నేడు శిథిల స్థితికి చేరాయి. చాలీచాలని భవనాలు.. చెదలు పట్టిన పుస్తకాలతో దీనస్థితిలో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పుస్తక ప్రియులు గ్రంథాలయాలవైపు అడుగు వేయలేక పోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి గ్రంథాలయాలకు చేయూతనివ్వాలని పలువురు కోరుతున్నారు.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11



అరకొర వసతుల మధ్య జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రియుల అవస్థలు..

పర్యావరణంపై కేంద్రానికి
నివేదిక అందజేస్తాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాళ్లగొమ్మూరులో పరిసరాలను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుక
- ఇరుజిల్లాల్లో ముగిసిన ఎంపీల బృందం పర్యటన

16

అయ్యా ! సమస్యలపై చర్చించండి



- అటకెక్కిన తడి, పొడి చెత్త సేకరణ
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- రేపు మరోసారి కార్పొరేషన్ పాలకవర్గ భేటీ

11

పోల్‌వార్‌కు..
తటస్థులు సై!



- రాజకీయ రంగప్రవేశానికి పలు రంగాల ప్రముఖుల ఆరాటం
- పార్టీ ఏదైనా పోటీకి సిద్ధమంటున్న ఆశావహులు
- ముందస్తు వ్యూహాలతో కార్యక్రమాలు..
- పార్టీల దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు
- గతంలో కొందరిని వరించిన పదవీ అదృష్టం

సాధారణ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం ఉంది. పార్టీలు, నాయకులు తమ తమ భవిష్యత్ వ్యూహాలపై ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పలురంగాలకు చెందిన కొందరు తటస్థులు వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ ఏదైనా సరే టికెట్ ఇస్తే పోటీకి సై అంటున్నారు. అందుకనుగుణంగా పార్టీల అధినాయకుల దృష్టిలో పడేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

11

ఆర్థిక అవసరాల్లో ఆదుకొనే ఐటీ రిటర్న్స్



బోనకల్: ఆదాయపు పన్ను పరిధిలో తాము లేమని భావించి చాలా మంది రిటర్నులు దాఖలు గురించి పట్టించుకోరు. పలు ఆర్థిక లావాదేవీల్లో ఐటీ రిటర్నుల ఫారం ఉపయోగపడుతున్నందున ఆదాయం పరిమితికి మించి లేకపోయినా రిటర్నులు దాఖలు చేయడమే మం చిది. ఏయే సందర్భాలలో ఐటీ రిటర్నులు ఉపయోగపడతా యో తెలుసుకుందాం.. ఆర్థిక సంస్థల నుంచి రుణం దరఖాస్తు చేసుకున్నప్పుడు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు గత మూడేళ్ల ఐటీ రిటర్నుల నకళ్లను అడుగుతారు. దరఖాస్తుదారు చెల్లింపు సామర్థ్యం మీద ఒక అవగాహన కలిగి ఉండేటందుకు గాను గృహ, వాహన, తదితర రుణాలకు రిటర్నులను అడుగుతారు. వీసా ప్రాసెసింగ్ కోసం గత రెండు మూడేళ్ల ఐటీ రిటర్నులను ఫైల్ చేయాల్సి ఉంటుంది. స్థిరాస్తి రిజిస్ట్రేషన్, బీమా, క్రెడిట్ కార్డుల దరఖాస్తు సమయంలో కూడా రిటర్న్ సమర్పించాలి.

అతి ప్రభావంతమైన సంకష్టహర గణపతి వ్రతం



ఖమ్మం సాంస్కృతికం: గణేశుడి వ్రతాలలో అత్యంత ప్రభావవంతమైనదీ, సర్వ సంకటాలను నివారించేదీ సంకష్టహర గణపతి వ్రతం. ఇది సుమారుగా ఏడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఇందుకుగాను మాఘ మాసం, కృష్ణ పక్షం, చతుర్థి తిథి, మంగళవారం, చంద్రోదయ సమయం అన్నీ కలిపి ఏక కాలంలో రావలసి ఉంటుంది. ఎన్నో జన్మల పుణ్యఫలం వల్లనే గాని ఈ వ్రత వివరాలు తెలియడం ఆచరించడం సాధ్యం కావని పురాణాలు చెపుతున్నాయి. గణేశ పురాణం ప్రకారం వినాయకుడి ఉపాసన ప్రాథమికంగా రెండు విధాలుగా ఉంటుంది. 1. వరద గణపతి పూజ, 2. సంకష్టహర గణపతి పూజ, వీటిలో వరద గణపతి పూజ చాలా వరకు అందరికీ తెలిసిందే. అది మనమంతా ఏటా చేసుకునే 'వినాయక చవితి'. అన్ని రకాల వరాలనూ మనకు అనుగ్రహించే ఈ వరద గణపతినే సిద్ధి గణపతి, వరసిద్ధి గణపతి అని కూడా పిలుస్తుంటారు. పూర్తి వ్రతం చేయగలిగినా లేకున్నా కనీసం చంద్రోదయ సమయంలో చంద్రునికి , చతుర్థి తిథికి, గణేశుడికి నమస్కరించి భోజనం చేయాలి. అత్యంత శ్రేయోదాయకమైన ముహూర్తంలో గణేశానుగ్రహం తప్పక కలుగుతుంది.



విద్యార్థి విజ్ఞాన్ మంథన్..

నేషనల్ టాలెంట్ టెస్ట్

- ఆరు నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు అవకాశం
- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుంచి ప్రశ్నలు
- విజేతలకు ప్రతీ స్థాయిలోనూ మెరిట్ సర్టిఫికెట్లు
- రీసెర్చ్ సెంటర్లను సందర్శించే అవకాశం

విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టడానికి జాతీయ స్థాయిలో పలు సంస్థలు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్‌మీడియట్ వరకు వివిధ విభాగాల్లో ప్రతిభ చూపడానికి చిన్నారులకు అవకాశం కల్పిస్తున్నాయి. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు ఇస్తున్నాయి. ఈ విధంగానే విభా (విజ్ఞాన భారతి), డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి ప్రకటన వెలువరించాయి. వివరాలు సంస్థ వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

- కొత్తగూడెం అర్బన్

పాఠశాలలే లాగినవ్వాలి..

ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత, ఇతర యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలు తొలుత ప్రిన్సిపాల్ పేరుతో పోర్టల్‌లో లాగినై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. తర్వాత విద్యార్థుల పేర్లను నమోదు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు నేరుగా లాగిన్ కావడానికి అవకాశం లేదు.

ఆకర్షణీయమైన బహుమతులు

స్కూల్, రీజియన్, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించే ప్రతిభ పోటీలో ప్రతీ పరీక్షలోను 100 ప్రశ్నలు 200 మార్కులకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతీ స్థాయిలో మెరిట్ సర్టిఫికెట్లతో పాటు ఆయా ప్రాంతాల్లోని రీసెర్చ్ కేంద్రాలను విజేతలు సందర్శించే అవకాశం ఉంటుంది. నిపుణుల పర్యవేక్షణలో రీసెర్చ్ కేంద్రాల్లోని విభాగాల్లో శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠిలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. రాష్ట్ర, జాతీయ స్థాయి విజేతలకు బంపర్ ఆఫర్ అందుబాటులో ఉంది. నగదు బహుమతులు ఎలాను ఉన్నాయి. వాటితో పాటు నేషనల్ విన్నర్స్‌కు అంతర్జాతీయ పరిశోధన కేంద్రాలను సందర్శించే వీలు కల్పిస్తోంది నిర్వాహక సంస్థ. తమలోని ఐక్యూను పరిశీలించుకోవడానికి ఇదో మంచి అవకాశమని విద్యా నిపుణులు అంటున్నారు.



పేర్లు నమోదు చేసుకోండి: డీఈవో

జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం డీఈవోలు ఎన్‌సీహెచ్. హయగ్రీవాచారి, విజయలక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. విభా (విజ్ఞాన భారతి), డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్‌సీ ఈఆర్‌టీ సంయుక్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలు పలికి తీయడం కోసం ఈ పరీక్ష నిర్వహి స్తోన్నట్లు తెలిపారు. పోటీలో ఆరో తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులు. అన్ని భాషల వారు పోటీలో పాల్గొనవచ్చు.

సిలబస్: సైన్స్ అండ్ మేథమేటిక్స్ (10వ తరగతి), విజ్ఞాన శాస్త్ర, భారతీయ శాస్త్రవేత్తలు అందించిన సేవలు, డాక్టర్ హోమిబాబా అండ్, డాక్టర్ విక్రమ్ సారాబాయి జీవితచరిత్ర, లాజిల్, రీజనింగ్, జనరల్ నాలెడ్స్ అనే అంశాలపై ప్రశ్నలుంటాయి.

భాష: మన రీజియన్ పరిధిలో పరీక్ష ఇంగ్లీష్, హిందీ, తెలుగులో రాసుకునే అవకాశం ఉంటుంది.

ఫీజు: ఒక్కొక్క విద్యార్థి రూ. 100లు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి.

రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. వీవీఎం. ఓఆర్‌జీ. ఇన్ (www.vvm.org.in)

రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ: సెప్టెంబర్ 20

పరీక్షల నిర్వహణ స్టేజీలు.: పాఠశాల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగుతాయని ఆసక్తి గల విద్యార్థులు, పాఠశాలలుwww.vvm.org.in అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను చేయించుకోవాలని, వివరాల కోసం 9247296012 అనే సెల్ నెంబర్‌ను సంప్రదించాలని డీఈవోలు సూచించారు. ప్రతీ స్థాయిలోనూ జవాబు పత్రం నకలు విద్యార్థులకు ఇస్తారు.

ఎడ్‌సెట్ పరీక్ష, ప్రవేశాల్లో మార్పులు

రెండేళ్ల బీఈడీ కోర్సు కోసం ఉత్తర్వుల జారీ

కొత్తగూడెం అర్బన్: ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్ విధానంలో మార్పులతోపాటు బీఈడీ కోర్సును రెండేళ్లపాటు పొడిగిస్తూ తెలంగాణ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు (జీవో నెం. 13, ఎల్‌ఆర్ నెం. టీఎస్‌సీహెచ్‌ఈ / సీఈటీ / తేది 09-08-2017, జీవో నెం. 24 తేదీ. 24-08-2017) జారీ చేసింది. గతంలో ఉన్న జీవో 92ను సవ రణలు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏటా మాదిరిగానే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎడ్‌సెట్ బీఈడీ ప్రవేశం కోసం నిర్వహిస్తారు. ఈ కోర్సు కాల పరిమితి రెండేళ్లపాటు ఉంటుంది. బీఈడీ కోర్సును రెండేళ్లుగా మార్చారు. బీఈడీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీస విద్యార్హత నిర్ణయించింది. బీఏ, బీఎస్‌సీ, బీకాం., బీఎస్‌సీ (హోం సైన్స్), డీసీఏ, బీబీఎం, లేక ఇతర మాస్టర్ డిగ్రీలలో కనీసం మార్కులు 50శాతం సాధించాలి. బ్యాచ్‌లర్ ఆఫ్ ఇంజనీరింగ్ లేక టెక్నాలజీలో సైన్స్, గణితం, ప్రత్యేక సబ్జెక్టులు కలిగి ఉండి 55శాతం మార్కులుండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర రిజర్వేషన్‌వ్యక్తులకు 40శాతం మార్కులు ఉండాలి.

మెథడాలజీలో కొన్ని ప్రత్యేకమైన మార్పులు చేశారు. గణితం మెథడాలజీ చేయాల్సిన అభ్యర్థులు బీఏ, బీఎస్‌సీ, బీకాం, గణితం కలిగి ఉండాలి. బీఏ, బీటెక్‌లో గణితం, బీసీఏలో గణితం, ప్రత్యేక సబ్జెక్టులుగా ఉండాలి. ఇంటర్మీడియట్‌లో తప్పనిసరిగా ఎంపీసీ గ్రూపులో ఉత్తీర్ణత సాధించాలి. ఫిజికల్ సైన్స్ మెథడాలజీ చేయాలంటే తప్పనిసరిగా బీఎస్‌సీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ పార్ట్ -2 గ్రూప్ కింద పూర్తి చేసి ఉండాలి. బీఈ, బీటెక్, బీసీఏలో ఫిజిక్స్, కెమిస్ట్రీ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ గ్రూపులో కలిగి ఉండాలి. బయోలాజికల్ సైన్స్‌లో మెథడాలజీ చేయాలంటే బీఎస్‌సీ, బీఎస్‌సీ హోం సైన్స్, బీసీఏలో సైన్స్ గ్రూపు కలిగి ఉండి, ఇంటర్‌లో బైపీసీ ఉండాలి. సోషల్ మెథడాలజీ పూర్తిచేయాలంటే బీఏ, బీకాం, బీబీఎం, బీసీఏలో తప్పనిసరిగా సోషల్ సైన్స్‌లో సబ్జెక్టులు ఉండాలి. ఇంగ్లీషు మెథడాలజీ చేయాలంటే తప్పనిసరిగా బీఏలో ఇంగ్లీషు లిటరేచర్, స్పెషల్ ఇంగ్లీషు, ఎంఏ ఇంగ్లీష్ చేసి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షల్లో కనీసం 38 మార్కులు సాధించి ఉండాలి. అదేవిధంగా ఇతర రిజర్వేషన్ గ్రూపునకు కూడా అదే వర్తిస్తుంది. మైనార్టీ బీఈడీ కాలేజీల్లో ప్రవేశంలో 70శాతం సీట్లు మైనార్టీలకు, 30శాతం సీట్లు నాన్ మైనార్టీలతో భర్తీచేయాల్సి ఉంటుంది.

అమ్మా, నాన్న ప్రోత్సాహంతోనే

ప్రభుత్వ ఉద్యోగం సాధించా

డాక్టర్ ఎస్. సోమరాజు దొర,
వైద్యాధికారి, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇంటర్వ్యూ Interview

'వైద్యం కోసం వచ్చే వారిని ఆత్మీయంగా పలుకరించి ధైర్యం చెప్తే వ్యాధి తగ్గిపోతుంది. వారితో స్నేహంగా మాట్లాడితే చికిత్సకు సహకరిస్తారు. మందులతో పాటు వైద్యుడిపై నమ్మకం రోగికి ఆరోగ్యాన్ని సమకూరుస్తుంది' అంటున్నారు డాక్టర్ ఎస్. సోమరాజు దొర. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ సంగతులు ఆయన మాటల్లో..

- పాల్వంచ టౌన్

● మాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలం. సరైన దారి సౌకర్యం కూడ లేని మారుమూల గిరిజనకు గ్రామం పెద్దమిడిసిలేరు. తల్లిదండ్రులు రామారావు, గౌరమ్మలకు చివరి సంతానంగా జూలై 1వ తేదీ 1983న జన్మించా.

● నా ఊరిలోనే 1, 2 తరగతులు చదివా. అనంతరం బెస్ట్ ఎవైలబుల్ స్కీంలో అర్హత సాధించి భద్రాచలంలో ఇంటర్ వరకు చదివా. అనంతరం ఎంబీబీఎస్ ఎంట్రెన్స్‌లో సీటు సాధించి 2001లో కామినేని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 2007లో పూర్తి చేశాను.

●2009లో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్‌గా ఒక సంవత్సరం ఎదిర పీహెచ్‌సీలో, 2001 వరకు ఉల్వనూరు వైద్యశాలలో పనిచేశా.

● 2014 నుంచి ఉస్మానియా వైద్యకళాశాలలో, 2017 జూలైలో (ఎంఎస్) జనరల్ సర్జరి పూర్తి చేశాను. సర్జన్‌గా తిరిగి పాల్వంచ ఆసుపత్రిలో 2017ఆగస్టు9న విధుల్లో జాయిన్ అయ్యాను.

● మా గ్రామం నుంచి ప్రధాన రహదారి చేరాలంటే బస్సు కోసం సత్యనారాయణ పురం వస్తే 15 కిలోమీటర్లు, చర్ల వెళ్తే 12 కిలోమీటర్లు నడవాల్సిందే. అమ్మా, నాన్నల ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించా.

● అప్పట్లో మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువగా ఉండటంతో పోలీస్ నిఘా ఎక్కువగా ఉండేది. హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ చేస్తున్నప్పుడు ఇంటికి వస్తే బస్ దిగి వెళ్తుంటే అప్పటి చర్ల ఎస్ఐ దేవారెడ్డి రెండు, మూడుసార్లు నన్ను పూర్తిగా చెక్ చేసే వారు. స్టేషన్‌కు కూడ రమ్మన్నారు. తర్వాత పూర్తి విషయం తెలిసి నన్ను ఆయన కూడ అభినందించారు.

● జగన్నాధపురం ఉత్తమ వైద్యాధికారిగా రెండుసార్లు ఎంపికై అవార్డులు సాధించా.

జమీందార్ రాజేశ్వరరావు కన్నుమూత


రాజేశ్వరరావు (ఫైల్)

అన్నపురెడ్డిపల్లి: భద్రా కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి బాలాజీ ఆలయ మాజీ ఛైర్మన్, రాజాపురం గ్రామానికి చెందిన కాళ్లూరి రాజేశ్వరరావు (85) అనారోగ్యంతో సోమవారం కన్ను మూశారు. కొంత కాలంగా హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అక్కడే చనిపోయారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాజేశ్వరరావు బాలాజీ ఆలయానికి ఛైర్మన్‌గా పనిచేసి ఆలయ అభివృద్ధికి కృషిచేశారు. వేలాది ఎకరాలతో భూస్వామిగా పెరు పొందారు. ఆయన మాజీప్రధాని పీవీ.నర్సింహారావుకు బంధువు. రాజేశ్వరరావు నామారం గ్రామ సమీపంలో లక్షలాది రూపాయలు వెచ్చించి శివాలయం నిర్మించారు. పేదలకు, ఆలయాలకు భూములు పంపిణీ చేశారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, బోయినపల్లి పెద్దసుబ్బారావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం జరగనున్నాయి.

నేడు న్యాయవాదుల నిరసన

ఖమ్మం లీగల్: వివిధ కోర్టుల్లో 2012కు ముందు పెండింగ్‌లో ఉన్న కేసులను 2018 మార్చి నాటికి పరిష్కరించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిరసిస్తూ మంగళవారం న్యాయవాదులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెమ్మసాని పట్టాభి, కార్యదర్శి ఎస్‌కే. జానీమియాలు ఒక ప్రకటనలో కోరారు. సెప్టెంబర్1న న్యాయవాదులు విధులకు హాజరుకారాదని పిలుపునిచ్చారు.

దిశ కమిటీ సమావేశం వాయిదా

ఖమ్మం కలెక్టరేట్: మంగళవారం జరగాల్సిన దిశకమిటీ సమావేశాన్ని సెప్టెంబర్ 5కు వాయిదా వేసినట్లు డీఆర్డీఏ పీడీ మురళీధర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి ఈనెల15న జరగాల్సిన దిశ కమిటీ సమావేశం 29కి వాయిదా పడిందని, అనివార్య కారణాలతో సమావేశం వచ్చేనెల 5కు వాయిదాపడిందని తెలిపారు.

నిధుల కేటాయింపుపై నివేదిక ఇవ్వండి

- ‘ప్రజావాణి’ పెండింగ్ ఆర్జీలను పరిష్కరించండి
- అధికారులకు కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశాలు

ఖమ్మం కలెక్టరేట్: షెడ్యూల్ కులాల అభివృద్ధికి కేటాయించిన ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఆర్థిక కేటాయింపుల వివరాలను శనివారం నాటికి నివేధికలను అందించాలని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో హాజరైన జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్డీఎఫ్ 2017-18 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖలకు రూ 14వేల 375 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని వీటిలో భాగంగా ఆయా శాఖ జిల్లా బాధ్యులు తమ శాఖకు సంబంధించిన కేటాయింపుల నిధులు వివరాలను తెప్పించుకుని నివేదికలను అందజేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రంలో 15.45శాతం ఉన్న ఎస్సీ జనాభాకు స్టేట్ డెవలెప్‌మెంట్ కింద రూ.88వేల కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. షెడ్యూల్‌కులాల అభివృద్ధికి గాను జిల్లాలో 41 శాఖలకు ఈఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేసి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

పెండింగ్ ఆర్జీలను పరిష్కరించండి

ప్రజావాణిలో అందుతున్న ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి గత వారంలో 72 ఆర్జీలు అందగా వాటిలో 14 దరఖాస్తులు పరిష్కరించారని నేటికీ 58దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన సమాధానాలను వెంటనే ఆర్జీదారులకు అందజేయాలన్నారు. రెవెన్యూశాఖలో 198 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని వీటిపై సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తు పరిష్కారంలో జాప్యానికి తావు లేదన్నారు. డివిజన్, మండల స్థాయిలో రెవెన్యూ శాఖకు సంబందించి ఆర్డీవో తహసీల్దారు కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంబందిత అధికారులు ఈ విషయాన్ని దరఖాస్తుదారులకు తెలపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ జి.హన్మంత్ కొడింబా, జిల్లా రెవెన్యూ అధికారి జె.శివశ్రీనివాస్, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమశాఖ అధికారి అచ్యుతానంద గుప్తా, డీపీవో శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులివే..:

ఖమ్మం కలెక్టరేట్: బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో వైరా రిజర్వాయర్ నుంచి వెళ్లే ప్రభుత్వ నీటిపారుదల పంట కాలువను అప్పారావు అనేవ్యక్తి పూడ్చేస్తున్నాడని, గతంలో ఓ మారు పూడ్చివేస్తే మళ్లీ తవ్వుకోవాల్సి వచ్చిందని బోనకల్ మండలం రాపల్లెకు చెందిన రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫీల్డ్‌చానెల్ కింద 40ఎకరాలు సాగవుతుందని కాలువ సర్వేనెంబర్ 87, 88 వద్ద పోతుందని ఆ కాలువను ఆ భూమి యజమాని పూడ్చివేస్తుండడంతో కింది ఆయకట్టు రైతులు నీళ్లందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ వెంటనే అక్కడి తహసీల్దారుకు ఫోన్లో ఆదేశాలు జారీచేశారు. కాలువ పూడ్చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- రజకుల రుణాలను సకాలంలో మంజూరు చేయాలని వాషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి రేగళ్ల కొండలు కలెక్టర్‌ను విజ్ఞప్తిచేశారు.
- ముదిగొండ మండలం అమ్మపేట గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం రెండు స్కూల్ బస్సులకు తప్పుడు రిజిస్ట్రేషన్లుచేసి అక్రమంగా బస్సులను నడుపుతోందని ఆరోపిస్తూ గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు.
- భూరికార్డుల్లో రిజిస్ట్రేషన్ అయి ఉన్నప్పటికీ పహణీల్లో తమ పేరు రావడం లేదని ఫిర్యాదులు అందాయి.


ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ లోకేష్‌కుమార్


వినతి అందిస్తున్న బోనకల్ రైతులు

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

‘ప్రజాదివస్’లో సీపీ ఇక్బాల్ ఆదేశం

ఖమ్మం క్రైం: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాదివస్‌కు స్పందన లభించింది.. జిల్లా వ్యాప్తంగా పలు మండలాలకు చెందిన ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను పోలీస్‌కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌కు వివరించారు.. ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని సీపీ అధికారులను ఆదేశించారు. తమ స్థలంలో సొంత ఇంటిని నిర్మించుకుంటుండగా కొంత మంది అడ్డుపడుతున్నారని ఖమ్మానికి చెందిన వృద్ధదంపతులు ఫిర్యాదుచేశారు.. ఆర్థికావసరాల కారణంగా తన తల్లి ఆమెకు చెందిన కొంత స్థలాన్ని అమ్ముతుండగా తాను కొనుగోలు చేశానని అయితే దీనిని వ్యతిరేకిస్తూ తన ఇద్దరు సోదరులు తన తల్లిపై దౌర్జన్యం చేస్తున్నారని, దీనిపై విచారించి చర్యతీసుకోవాలని నేలకొండపల్లికి చెందిన ఒక మహిళ ఫిర్యాదుచేసింది.. మతిస్థిమితం కోల్పోయిన తన భర్త ఇల్లువిడిచి వెళ్లాడని అతని నాలుగు ఎకరాల భూమిని తన మరిది ఆక్రమించుకొని రిజిష్ట్రేషన్ చేయించుకున్నాడని నేలకొండపల్లికి చెందిన ఒక మహిళ ఆరోపించింది.


ప్రజాసమస్యలు స్వీకరిస్తున్న సీపీ ఇక్బాల్

టీడీపీ నేతల్లో ‘నంద్యాల’ జోష్

- భూమా గెలుపుతో ఖమ్మంలో సంబురాలు
- కేక్‌కట్‌చేసిన ఎమ్మెల్యే సండ్ర...
- బాణసంచా కాల్చిన కార్యకర్తలు


కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర


బాణసంచా కాల్చుతున్న టీడీపీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో టీడీపీ జిల్లా నేతలు, కార్యకర్తలు విజయోత్సవం జరుపుకొన్నారు. ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు బాణసంచా కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రవెంకట వీరయ్య కేక్‌కట్ చేసి.. స్వీట్లు పంచారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి విజయం కట్టబెట్టి.. అక్కడి ప్రజలు వైసీపీకి, జగన్‌కు తగిన బుద్ధిచెప్పారన్నారు. ఈ విజయం తమ నేత, ఏపీ సీఎం చంద్రబాబు పని తీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఏలూరి శ్రీనివాసరావు, కేతినేని హరీష్, గొడ్డేటి మాధవరావు, రాయపూడి జైకర్, చిరుమామిళ్ల నాగేశ్వర రావు, చిత్తారు సింహాద్రియాదవ్, నాగార్జునపు శ్రీనివాస్, వాకదాని కోటి, తిప్పట్ల గోపాల్, మన్నేటి నాగేశ్వరరావు, బిక్షపతి రాథోడ్, కోలేటి రాధాకృష్ణ, మోత్కూరి శ్రీనివాసరావు, దుద్దుకూరి సుమంత్, సరిపూడి సతీష్, చాగంటి శ్రీకాంత్, నల్లమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నామా, తుళ్లూరి హర్షం...

నంద్యాల ఉపఎన్నిక లో టీడీపీ విజయంపై ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు అక్కడి ప్రజలు ఈ విజయంతో పూర్తిమద్దతు పలికారని, అదే క్రమంలో వైసీపీ ఆగడాలను తిప్పికొట్టారని అన్నారు. తమ అభ్యర్థిది ప్రజావిజయంగా అభివర్ణించారు.

టీడీపీ లీగల్‌సెల్ హర్షం

ఖమ్మంలీగల్: కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల టీడీపీ లీగల్‌సెల్ ఖమ్మం అధ్యక్షుడు గోగుల బ్రహ్మయ్య హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓప్రకటన విడుదలచేశారు. ఆయనతో పాటు మువ్వా నాగేశ్వరరావు, అమర నేని శ్రీనివాసరావు, అక్బర్‌పాషా, కాళ్లూరి లక్ష్మీనర్సింహారావు, శేఖర్‌రాజు, నాగటి రాము తదితరులు కూడా హర్షం తెలిపిన వారిలో ఉన్నారు.

రేపు ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపిక

సత్తుపల్లి: సత్తుపల్లి నగరపంచాయతీ, పట్టణ పరిధి లోని షెడ్యూల్డ్ కులాల కోఆపరేటివ్ సభ్యులు రుణాలను లాటరీ పద్ధతిలో బుధవారం ఎంపిక చేయనున్నట్టు నగరపంచాయతీ కమిషనర్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాలకోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు బుధవారం సాయంత్రం 4గంటల్లోపు పట్టణంలోని 15వ వార్డులో గల ఐకేపీ కార్యాలయానికి రావాలని సూచించారు. రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నవారి సమక్షంలో లాటరీ పద్ధతిద్వారా ఎంపికచేయనున్నట్టు ఆయన తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

● డీఐఈవో ఆండ్రూస్

సత్తుపల్లి: ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, ల్యాబ్, ఇతర వసతుల పట్ల జాగ్రత్తలు పాటించాలని డీఐఈవో ఆండ్రూస్ అన్నారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా కళాశాలల్లో ఇప్పటి వరకు అయిన అడ్మిషన్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో చేరే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే అన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకోసం బస్‌పాస్ సౌకర్యాలను కల్పించడంలో యాజమాన్యాలు శ్రద్ధ చూపాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయకుండా వారికి సహకరించాలని ఈసందర్భంగా సూచించారు. అనంతరం కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో పదవీవిరమణ సమీపించడంతో ముందస్తుగా శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు జీవీ లింగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వీరారెడ్డి, మమంద్రారెడ్డి, సత్యనారాయణ, రామకృష్ణామాచార్య, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


డీఐఈవో ఆండ్రూస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సాక్షర్‌భారత్ కోఆర్డినేటర్లు స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలి

పెనుబల్లి: సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలని సాక్షర్ భారత్ మండల కోఆర్డినేటర్ బానోతు జాను అన్నారు. సోమవారం పెనుబల్లి మండలపరిషత్ కార్యాలయంలో గ్రామ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. గ్రామాల్లోని లోక శిక్షక్ కేంద్రాల్లో రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజలకు చైతన్య పరాచాలని, బహిరంగంగా మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలి

సత్తుపల్లి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని మదర్ థెరిస్సా విద్యాసంస్థల యాజమాన్యం కోరింది. ఆదివారం కళాశాలలో బీ ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డైరక్టర్లు కొత్తూరు సత్యనారాయణ, కందిమళ్ల కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, ఏకాగ్రతతో చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని విద్యార్థులకు సూచించారు. మంచిగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ తణుకు సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఓరియంటేషన్ నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్నటికీ చెరిగిపోనిది ఫొటోఒక్కటే: సీఐ వెంకటనర్సయ్య

సత్తుపల్లి రూరల్: మనం మరణించినా మన జ్ఞాపకాలు ఫొటోల రూపంలో అలాగే ఉంటాయని, ఎన్నటికీ చెరిగిపోనిది ఫొటో మాత్రమేనని సత్తుపల్లి సీఐ వెంకటనర్సయ్య అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన ఫొటోగ్రఫీ కుటుంబ సంబరాల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫొటో అనేది వాస్తవ దృశ్యమని, దీనిఅవసరం ప్రతిఒక్కరికీ ఉంటుందన్నారు. ప్రస్తుతం అనేక సాంకేతిక పరిజ్ఞానాలు అందుబాటులోకి వచ్చాయని, వాటిని ఫొటోగ్రాఫర్లలంతా సద్వినియోగం చేసుకోవాలని అకాంక్షించారు. ముందుగా ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు మలికంటి రాము సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై వసంత్‌కుమార్, ఫొటోగ్రాఫర్లు వేముల నరసింహారావు, రాఘవాచార్యులు, హరీంద్రనాథ్, మోహన్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, గోవిందాచారి, సాయి, హరీష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

భక్తులకు మహాన్నదాన కార్యక్రమం

కల్లూరు: కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ఎదురుగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం ప్రాంగణంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటికి నాలుగో రోజు అయిన సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోట్రు రాజేష్, తిప్పారెడ్డి నరేంద్ర, కోమటి మారేష్; టి.సురేష్; లింగనబోయిన భానుప్రకాష్‌ల ఆధ్వర్యంలో 2000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు కాటమనేని వెంకటేశ్వరరావు, స్థానిక ప్రముఖులు మూకర విజయ్‌రావు, పోట్రు నరసింహారావు, గొల్లమందల ప్రసాద్, లింగనబోయిన నరసింహారావు, కోమటి రాంబాబు, మాజీ సర్పంచిలు కోమటి వెంకటేశ్వర్లు, గొల్లమందల శశిరేఖలు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులను అరికట్టాలి: పీవైఎల్

తల్లాడ: మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు షేక్ లాల్‌మియా కోరారు. ఈమేరకు సోమవారం తల్లాడ ఈవోఆర్డీ సుందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటిని క్లోరినేషన్ చేయడంలేదని, డ్రెయినేజీల్లో మురుగు నిలిచి కంపుకొడుతున్నాయని, గిరిజనగ్రామాల్లో ఇప్పటికే విషజ్వరాల బారినపడి ప్రజలు అనారోగ్యంబారినపడ్డారని ఆవేదనవ్యక్తంచేశారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యకేంద్రాల్లో ఖాళీగావున్న పోస్టులను భర్తీచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ కల్లూరు, వైరా డివిజన్ కార్యదర్శి గద్దల సహదేవ, లక్ష్మణ్, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన వేంసూరు టీఆర్‌ఎస్ నాయకులు


మంత్రిని కలిసిన వేంసూరు సర్పంచ్, టీఆర్‌ఎస్ నాయకులు

వేంసూరు : ఇటీవల అనారోగ్యానికి గురైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేంసూరు టీఆర్‌ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మంత్రిని పరామర్శించిన వారిలో వేంసూరు సర్పంచి తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, సొసైటీ డైరక్టర్ పెయ్యాల యాకూబ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు టి.కృష్ణారావు, గౌడ సంఘం నాయకులు మల్లెల్లి నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, రహీం, కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి ప్రారంభించారు. తొలిరోజున ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో 14, 17 సంవత్సరాల బాలికలకు సంబంధించి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండలపరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. పీడీలు పసుపులేటి వీరరాఘవయ్య, ఆదర్శ్, జయరాజు, నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో టీడీపీ శ్రేణుల్లో సంబురం

తల్లాడ: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తల్లాడలో సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల నాగయ్య, మండల నాయకులు శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, వెల్లంకి వెంకటేశ్వర్లు, నున్నా చిన్నతిరుమలరావు, ఎక్కిరాల సుదర్శన్, శీలం శ్రీనివాసరెడ్డి, దుగ్గినేని వెంకటేశ్వర్లు, రావూరి రవిప్రసాద్, మొక్కా కృష్ణార్జున్, ఎన్.సురేష్‌బాబు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన టీడీపీ గెలుపు పట్ల సత్తుపల్లి టీడీపీ నాయకులు సోమవారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్ల సంజీవ రెడ్డి, సత్తుపల్లి మండల అధ్యక్షుడు దొడ్డా శంకర్‌రావు ఆధ్వర్యంలో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లభనేని పవన్, ధూదిపాళ్ల రాంబాబు, దాడి రఘు, దొడ్డా సురేష్, అద్దంకి అనిల్ కుమార్, చిల్లపల్లి చక్రవర్తి, నాగు, మదీనా పాషా పాల్గొన్నారు.


తల్లాడలో విజయోత్సవం, మిఠాయిలు పంచుకుంటున్న దృశ్యం

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	జయ జానకీ నాయక
● శ్రీబాలాజీ	అర్జున్‌రెడ్డి
● సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	వివేకం

ఎంఆర్ వ్యాక్సిన్ లక్ష్యాన్ని చేరుకుంటాం

అదనపు డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్

కల్లూరు: ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహణ అమలులో లక్ష్యాన్ని చేరుకుంటామని కల్లూరు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ అన్నారు. కల్లూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమ నిర్వహణ అమలుతీరులో ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, విద్యాశాఖ ఉపాధ్యాయులు, వైద్యశాఖ సిబ్బంది సయన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలో 77.942 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాల్సివుండగా ఇప్పటి వరకు 50.000 మంది పిల్లలకు వేశామన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాంతులు, విరేచనాలు, జ్వరాలు సోకినట్టయితే ప్రజలు వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్య చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డి.మాధవి, సీహెచ్‌వో రేవతి, హెచ్‌వో పెద పుల్లయ్య, ఎస్‌వోలు వెంకటనారాయణ, ఏఎన్ఎంలు భారతి, అంగన్‌వాడీ టీచర్‌లు పద్మ, సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో: మండలపరిధిలోని చౌడవరం గ్రామసమీపంలో ఆదివాసీలు నివాసం ఉంటున్న ప్రాంతంలో లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అన్ని ఆదివాసీ ప్రాంతాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ అందజేయాలని తెలిపారు. . ఆయన వెంట లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. లింగగూడెం హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో విద్యార్థులకు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఎంఆర్ వ్యాక్సిన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పీవీ రామారావు పాల్గొన్నారు.


వ్యాక్సిన్ పంపిణీని పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్

ఐద్వా కార్యవర్గం ఎన్నిక


అధ్యక్ష, కార్యదర్శులుగా కృష్ణవేణి, రజిత

వైరా: అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం వైరా పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా తోట కృష్ణవేణి, గుడిమెట్ల రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వైరా ఐద్వా నాల్గో పట్టణ మహాసభ జరిగింది. 19మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దేవభక్తిని లక్ష్మీతులసి, వేదగిరి కళావతి, సహాయ కార్యదర్శులుగా బత్తుల ప్రమీల, తాటి కృష్ణవేణి, గౌరవాధ్యక్షురాలిగా మచ్చా మణి ఎన్నికయ్యారు.

సర్వేపై విధివిధానాలు ప్రకటించాలి: సీపీఎం

ఎర్రుపాలెం: రాష్ట్రంలో రైతు భూసమగ్ర సర్వేపై ప్రభుత్వం విధి విధానాలను ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వేల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం మండలపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భూసమగ్ర సర్వే పేరుతో రైతులను అయోమయానికి గురిచేస్తూ రుణాలు అందకుండా ఇబ్బందులు పెట్టడం ప్రభుత్వానికి సరికాదన్నారు. గ్రామ రైతు సమన్వయ సమితుల నియామకంలో సభ్యులను ఏకపక్షంగా నియమించకూడదన్నారు. కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని పార్టీల రైతుసంఘం నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు మండల కార్యదర్శి జీ.కోటేశ్వరావు, సీఐటీయూ నాయకులు సంజీవరావు పాల్గొన్నారు.

చింతనిప్పు వెంకయ్యకు ఎంపీ నివాళి


నివాళులు అర్పిస్తున్న ఎంపీ

కొణిజర్ల: మండలపరిధిలోని తనికెళ్లలో చింతనిప్పు వెంకయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. జడ్పీటీసీ తేజావతు సోమ్లానాయక్, వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, వైస్‌ఎంపీపీ తాళ్లూరి చిన్నపుల్లయ్య, వైరా ఏఎంసీ డైరక్టర్లు కోసూరి శ్రీను, కొనకంచి మోషె, టీఆర్ఎస్ జిల్లా నాయకులు దయాకర్‌రెడ్డి, బొర్రా రాజశేఖర్, పోట్ల శ్రీను, బానోతు బాలాజీ, డేరంగుల బ్రహ్మం, మండల నాయకులు చింతనిప్పు నరసింహారావు, కిలారు మాధవ రావు, పరికపల్లి శ్రీను, పత్తి లాలయ్య, బోసు, కృష్ణ పాల్గొన్నారు.

'పోడు సాగుదారులకు పట్టాలిచ్చే వరకూ పోరాటం'

పెనుబల్లి: పోడు వ్యవసాయం చేసుకుంటున్న పేదల భూములకు పట్టాలిచ్చే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మండలపరిధిలోని పలు గ్రామలకు చెందిన పోడు సాగు చేస్తున్న పేదలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పోడు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చలమాల విఠల్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిమట విశ్వనాథం పాల్గొన్నారు.

వలలతో మొక్కజొన్నకు రక్షణ


టీఎల్‌పేట సమీపంలో మొక్కజొన్న చేలకు వలలతో రక్షణ

ఏన్కూరు: మండలపరిధిలోని పలు గ్రామాల్లో సాగుచేసిన మొక్కజొన్న చేలకు రక్షణగా రైతులు వలలను ఏర్పాటుచేశారు. కోతులు, ఇతర జంతువుల భారినుంచి పంటను కాపాడుకొనేందుకు రైతులు ఈవిధంగా వలలను ఏర్పాటుచేశారు.

ఘనంగా గణనాథుడికి వీడ్కోలు

తల్లాడ: తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. లడ్డూ వేలం నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్‌పై ప్రత్యేకంగా అలంకరించి వినాయక విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. డప్పులతో బాణసంచా కాలుస్తూ చిన్నారులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఇంటా గణనాథుడికి పుష్పాలు, కొబ్బరికాయలను భక్తులు సమర్పించుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న వాగులో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు.


నిమజ్జనోత్సవ ఊరేగింపులో కేరింతలు కొడుతున్న చిన్నారులు

సమన్వయసమితుల ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించాలి

తల్లాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సమన్వయసమితుల ఏర్పాటులో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. సోమవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రైతు సమన్వయసమితుల ఏర్పాటులో భాగస్వామ్యం కల్పించటం జరుగుతుందన్నారు. ఈ విషయమ్మై చర్చించేందుకు మంగళవారం మధ్యాహ్నం సత్తుపల్లిలో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈసమావేశంలో జడ్పీటీసీ మూకర ప్రసాద్, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి, సర్పంచ్‌లు పోట్రు శరత్‌బాబు, దిరిశాల నర్సింహారావు, ఆత్మ డైరెక్టర్ దిరిశాల వీరభద్రరావు, టీఆర్ఎస్ మండల నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుండేటి వీరారెడ్డి, పోట్రు చిన్నదర్గయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), మాజీ సర్పంచ్‌లు అనుమోలు బుజ్జిసాగర్, గణేశుల నర్సింహారావు, బొగ్గుల కృష్ణారెడ్డి, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, గొడ్ల ఇసాక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు: సీపీఎం

వైరా: విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు కె.నర్సయ్య పిలుపునిచ్చారు. వైరాలో సోమవారం నిర్వహించిన విద్యుత్ పోరాట అమరవీరుల స్మారకదినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. 2000వ సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం విద్యుత్‌చార్జీల పెంపునకు నిరసనగా ఉద్యమించిన వారిపై కాల్పులు జరిపి పోరాటవీరులను పొట్టనబెట్టుకుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, నాయకులు పైడిపల్లి సాంబశివరావు, వీసీ.సత్యనారాయణ, బాజోజు రమణ, సుంకర ఉదయభాస్కర్, షేక్.షహనాబీ, తూము రామారావు పాల్గొన్నారు.


రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నీటితో కళకళలాడుతున్న బేతుపల్లి పెద్దచెరువు


నిండిన బేతుపల్లి పెద్దచెరువు, 17 అడుగులకు చేరుకుంటున్న నీటిమట్టం, కాలువలో ప్రవహిస్తున్న నీరు

సత్తుపల్లి రూరల్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు బేతుపల్లి పెద్దచెరువులో భారీగా వరద నీరుచేరి పూర్తిగా నిండి అలుగు పారుతోంది. సోమవారం నీటి మట్టం 17 అడుగులకు చేరింది. చెరువు సామర్థ్యం 18 అడుగులు. ఇప్పటికే చెరువు పూర్తిగా నిండి నీటితో కళకళలాడుతోంది. చెరువులోకి ఇన్‌ఫ్లో 800క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువద్వారా 450 క్యూసెక్కులు, చెరువు అలుగుద్వారా 350 క్యూసెక్కుల నీరు పారుతోంది. ప్రత్యామ్నాయ కాలువద్వారా వెళ్తున్న వరదనీరు వేంసూరు మండలంలోని చెరువులు పూర్తిగా నిండాయి. ఈఏడాది వర్షాలు అధికంగా కురవడంతోపాటు చెరువు పూర్తిగా నిండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈ ఏడాది రెండు పంటలు పండుతాయని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

మేకలమందపై దూసుకెళ్లిన లారీ

ఒకరి మృతి,మరొకరికి తీవ్రగాయాలు

15మేకలు మృత్యువాత


వెంకన్నమృతదేహం

ములకలపల్లి: అతివేగంగా వచ్చిన లారీ మేకల మందపై దూసుకెళ్లటంతో ఒకరు మృతిచెందగా, జీవాలు మృత్యువాతపడ్డాయి. మరోవ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో సోమవారం రాత్రి జరిగింది. మండలంలోని పూసుగూడేనికి చెందిన ఓ యజమాని మేకలను, గొర్రెలను మేపటానికి పాలేర్లు అడివికి తోలుకెళ్లారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జీవాలకు ఇర్పా వెంకన్న(48), బానోతు కుమార్ తిరిగి ఇంటికి తోలుకువస్తున్నారు. ఇదే సమయంలో మాధారం, కొమ్ముగూడెం గ్రామాల మధ్యన గల ఈదుల వాగు సమీపంలో ములకలపల్లి వైపు నుంచి పాల్వంచకు వెళుతున్న లారీ జీవాల మీదకు దూసుకువచ్చింది. ఈ ఘటనలో వెంకన్న(48) అక్కడిక్కడే మృతిచెందాడు. మరో 15జీవాలు మృత్యువాతకు గురయ్యాయి. ప్రమాదంలో బానోతు కుమార్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇర్పా వెంకన్నది ఏన్కూరు మండలం తిమ్మారావుపేట శివారు రాజలింగాల. ఇతను కొంతకాలంగా పాలేరుగా ఉంటున్నాడు. బానోతు కుమార్‌ది ములకలపల్లి మండలం పూసుగూడెం పంచాయతీలోని వడ్డురామవరం. ములకలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

నేషనల్ సౌత్‌జోన్ సెపక్‌తక్రాకు తరంగిణి



పాల్వంచ టౌన్: విజయవాడలో ఈనెల 28 నుంచి 30వతేదీ వరకు జరగనున్న ఐదోనేషనల్ సౌత్‌జోన్ సెపక్‌తక్రా పోటీల్లో అన్నం తరంగిణి పాల్గొంటుందని తండ్రి వెంకటేశ్వర్లు సోమవారం విలేకరులకు తెలిపారు. పాల్వంచకు చెందిన ఆమె పలు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలను సాధించటం తెలిసిందే. తెలంగాణ మహిళా జట్టు ఈ పోటీల్లో కూడ తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రాణం ఖరీదు రెండు లక్షలు!

- **ఇంజక్షన్ వికటించి మహిళమృతి**
- **ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**
- **రూ.రెండు లక్షల పరిహారం చెల్లించిన వైద్యుడు**


ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బంధువులు, విజయ మృతదేహం

కారేపల్లి: ప్రాణాలు నిలబెట్టుకోవాలని ఓ మహిళల ఆస్పత్రికి వచ్చింది. అక్కడి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. బంధువుల ఆందోళనతో ఆస్పత్రి సిబ్బంది రూ.రెండులక్షలు చెల్లించటంతో వ్యవహారం సద్దుమణిగింది. ఈ విషాద సంఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల పరిధిలోనే పోలంపల్లి(దుబ్బతండ)కు చెందిన భూక్య విజయ(38) కొంతకాలంగా డయోబైటిక్ వ్యాధి, పక్షవాతంతో బాధపడుతోంది. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షలు నిర్వహించిన వైదుడు ఇంజక్షన్ రాశారు. నర్సు సోడె వెంకట రమణ ఇంజక్షన్ చేసిన కొంతసేపటికే ఆమె కుప్పకూలిపోయి మృతి చెందింది. విజయ మృతి చెందిన వార్త తెలుసుకున్న బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు తరలివచ్చారు. ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలు విజయ భర్త అనార్యోగంతో ఐదు సంవత్సారాల క్రితం మృతి చెందారని, ప్రస్తుతం విజయ కూడా మృతి చెందటంతో ఇద్దరు కొడుకులు,కూతురు అనాథలుగా మిగి లారని బంధువులు విలపించారు. పోలంపల్లి, ఉసిరికాయలపల్లి సర్పంచ్‌లుదారవత్ భద్రు నాయక్, బన్సీలాల్ డాక్టర్ రాఘవులు తో మాట్లాడి కుటుంబానికి రూ.రెండు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్ మేరకు చెల్లించేందుకు వైద్యుడు అంగీకరించడంతో వ్యవహారం సద్దుమణిగింది

వైద్యం చేయలేదు

● **డాక్టర్ రాఘవులు**

విజయకు మేం ఎలాంటి వైద్యపరీక్షలు చేయలేదు. ఇల్లెందు నుంచి ఆమె తెచ్చుకున్న ఇంజక్షన్లను నర్స్ తెలియకుండా చేశారు. మృతురాలి పిల్లలు అనాథలుగా చూడకూడదనే మానవతా దృక్పథంతో పరిహారం అందజేశాం.

డెంగ్యూ గుప్పిట నాగులవంచ

ఇప్పటికే 26మందికి వ్యాధినిర్ధారణ

డెంగ్యూతో ఓ మహిళ మృతి

ఖమ్మం,హైదరాబాద్‌లలో చికిత్స


మురికి కాల్వలలో నిలిచిన నీరు,


డెంగ్యూతో మృతి చెందిన చిలకమ్మ (ఫైల్)

చింతకాని: నాగులవంచ గ్రామాన్ని డెంగ్యూ జ్వరం వణికిస్తోంది. 15రోజులుగా ప్రజలు జ్వరాలతో అల్లాడిపోతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా జ్వరపీడుతులే. అపరిశుభ్రత కారణంగానే గ్రామంలో జ్వరాలు విజృభిస్తున్నాయని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఒక్కో ఇంటిలో ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పున మంచాన పడుతున్నారు. జ్వరపీడుతులు ఖమ్మం,హైదరాబాద్ లాంటి పట్టణాలలో చికిత్స పొందుతున్నాయి. చికిత్స నిమీత్తం ఆసుపత్రులలో రూ.30నుంచి 40వేల వరకు ఖర్చు అవుతుందని రోగులు వాపోతున్నారు. గ్రామంలో రోజురోజుకు డెంగ్యూ బాధితుల తీవ్రత పెరుగుతుండడంతో పదుల సంఖ్యలో డెంగ్యూ బాధితులు ఉండగా విషజ్వరాలు భారిన పడ్డ రోగులు 200మందికి పైగా ఉన్నరంటే గ్రామంలో పరిస్థితి తీవ్రత అర్ధమవుతుంది. ప్లేట్‌లెట్‌లు పడిపోతుండటంతో సమీప ఆర్‌ఎంపీలు,ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరుతున్నారు. సుమారు గ్రామంలో 200మందికి పైగా జ్వరపీడుతులు ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయాల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

గ్రామం మురికికూపం

చింతకాని మండలం నాగులవంచ మురికి కూపంగా మారింది. పాతఇనుప సామాన్ల షాపులు,చికెన్ షాపులలో వంటి వాటిలలో వచ్చిన వ్యర్థాలతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన బిల్లకంటి చిలకమ్మ(85)అనే మహిళ మృతి చెందడంతో గ్రామస్తులలో భయాందోళన మరింత పెరిగింది. పరిశుభ్రతకు ప్రత్యేక సిబ్బందితో పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ పడిశాల లక్ష్మినారాయణ,పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో సర్వే చేసి రోగులకు చికిత్సలు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

డెంగ్యూతో వృద్ధురాలి మృతి

నాగులవంచలో బిల్లకంటి చిలకమ్మ (85)సోమవారం డెంగ్యూజ్వరంతో మృతి చెందారు. ఆమె పదిరోజులు జ్వరం తో బాధపడుతోంది.స్థానికంగా చికిత్స పొందు తున్న ప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆది వారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందతూ మృతి చెందారు.

దోమల నిర్మూలనతోనే జ్వరాలు అదుపు

● **డీఎంహెచ్‌వో కొండల్‌రావు**

దోమలను నిర్మూలిస్తేనే జ్వరాలు అదుపు చేయవచ్చని ఖమ్మం జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు తెలిపారు. మండల పరిధిలోని జ్వర పీడుతులతో నివడిన నాగులవంచ గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలు నిర్వహించి చికిత్స చేస్తున్నట్లు వివరించారు. నాగులవంచలో జ్వరాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వారిలో 26 మంది డెంగ్యూ సోకిన్నట్లు తెలిపారు. వారం రోజుల్లో జ్వరాలు పూర్తి స్థాయిలో అదుపులోకి తెస్తామన్నారు. అయన వెంట జిల్లా మల్లేరియ అధికారి రాంబాబు,సర్పంచ్ పడిశాల లక్ష్మినారాయణ,కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు ఉన్నారు.


పెంటదిబ్బలను పరిశీలిస్తున్న కొండల్‌రావు

ఖమ్మంలో ఏటీఎం నుంచి రూ.లక్ష చోరీ

ఖమ్మం క్రైం: ఖమ్మంలో సోమవారం సైబర్ నేరం నమోదయ్యింది.. ఖాతాదారుడికి తెలియకుండానే అతడి ఏటీఎం నుంచి రూ.లక్ష రూపాయలు ఆన్‌లైన్ లావాదేవీలు జరిగాయి. రాపర్తి నగర్ ప్రాంతానికి చెందిన చిన్ని నవీన్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఖమ్మంలోని స్వగృహానికి వచ్చిన అతను ఆదివారం అర్ధరాత్రి డీఆర్‌డీఏ వద్దగల ఏటీ ఎం నుంచి తన ఖాతాలో రూ.ఐదువేలు డ్రాచేశాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికి అతడి ఖాతానుంచి లక్షరూపాయల ఆన్‌లైన్ కొనుగోళ్లు జరిగి నట్లు మెసేజ్ రావటంతో ఖంగుతిన్నాడు.. రాత్రి సమయం కావటంతో సోమవారం బ్యాంకుకు సమాచారం ఇచ్చాడు. టుటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని సైబర్ క్రైం విభాగానికి అప్పగించారు.

మంటల్లో పడి బాలుడి మృతి


మృతి చెందిన బాలుడు

కరకగూడెం: మంటల్లోపడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో సోమవారం జరిగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన సోడి ఈడమయ్య, అడమమ్మ కటుంబం మండల పరిధిలోని పద్మాపురం పంచాయతీ నీలాద్రిపేట గ్రదమంలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరిలో చిన్నవాడైన మంగయ్య(ఐదు నెలలు) ఆదివారం రాత్రి నిద్రిస్తున్నాడు. ఈ సమయంలో దోమలు కడుతున్నాయని ఏడుస్తుండటంతో మంచం పక్కన కట్టెలతో మంట ఏర్పాటు చేశారు. నిద్రిస్తున్న సమయంలో మంచంపై నుంచి మంటల్లో పడటంతో మృతి చెందాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,000	4,800	5,050
మిర్చి	2,500	3,800	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,800	4,000	4,380
పెసలు	3,050	4,050	5,100
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	29
కొత్తగూడెం	24	28

తానా ఆధ్వర్యంలో
డెట్రాయిట్‌లో తెలుగు గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేసిన ప్రవాసాంధ్రులు ఇన్‌సెట్‌లో తానా అధ్యక్షుడు జయశేఖర్

భద్రాచలంటౌన్: తెలుగుభాషపై వారి మమకారం మరువలేనిది. దశాబ్దాల కాలం క్రితం ఎల్లలు దాటినా తెలుగు భాషపై వారికున్న వాత్సల్యాన్ని మరువకుండా తమదైన శైలిలో తెలుగుభాషాభివృద్ధికి తానా కృషి చేస్తోంది. డెట్రాయిట్‌లోని నోవాయిలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెలుగు గ్రంథాలయాన్ని తానా(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రారంభించింది. తెలుగు భాషను ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు నేర్పేందుకు, పట్టు సాధించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తానా అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన ఫోన్లో మాట్లాడుతూ తానా వివిధ రూపాల్లో తెలుగు భాషాభివృద్ధికి తమవంతు పాత్ర పోషిస్తోందన్నారు. ఆన్‌లైన్‌లో తొలి తెలుగు డిక్షనరీ రూపొందించి, గిడుగు రామ్మూర్తిపంతులు చూపిన మార్గంలో పయనించేందుకు కృషి చేస్తుందన్నారు గ్రంథాలయం ఏర్పాటుకు తానాతో పాటు తెలుగుసాంస్కృతిక విభాగం దోహదపడ్డాయని తెలిపారు.

రేపు, ఎల్లుండి ఇరుజిల్లాల్లో
మంత్రి తుమ్మల పర్యటన



ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం /ఖమ్మం కలెక్టరేట్: రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 30,31న బుధ, గురువారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన 30న మధ్యాహ్నం ఒంటిగంటకు బయల్దేరి ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలో రామ్‌లీలా ఫంక్షన్‌హాల్లో జరిగే మీటింగ్‌లో పాల్గొంటారు. 31న ఉదయం 11గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం లచ్చగూడెంకు వెళ్లి అక్కడ అటవీశాఖ మంత్రి జోగురా మన్నతో కలిసి హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు దమ్మపేట మండలం అంకెపాలెంచేరుకుని అక్కడ అశ్వారావుపేట నియోజకవర్గ సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొంటారు. అక్కడ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కాలనీని మంత్రి తుమ్మల ప్రారంభిస్తారు.

సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు
ఇరు జిల్లాల క్రీడాకారులు



సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన ఉభయ జిల్లా జట్టు

కొత్తగూడెం అర్బన్: కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో సెప్టెంబర్ 18, 19తేదీల్లో జరిగే అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టులో ఇరు జిల్లాలకు చెందిన 11మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఖమ్మం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో కే. రాజేష్, జె. అయ్యప్ప, ఎస్. సాయి, ఎ. మైథిలి, తేజశ్రీ (ఖమ్మం), బి. కార్తీక్ (పాల్వంచ), సీహెచ్. నవీన్ కుమార్ (చర్ల), ఎస్. మహేష్‌రెడ్డి (భద్రాచలం), డి. సుష్మా బాయి, కే. మాన్విత (కొత్తగూడెం), గౌతమి (సత్తుపల్లి) ఎంపికయ్యారు. ఎంపికైనవారికి ఒకటినుంచి 15 వరకు హైదరాబాద్‌లో క్యాంపులో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, డీఎస్‌సీ కోచ్ ఎండీ. గౌస్, డీవైఎస్‌ఓ వెంకట ర ంగయ్య, కోశాధికారి రాజేంద్ర ప్రసాద్, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బి. హన్మంతరావు అభినందించిన వారిలో ఉన్నారు. మరిన్ని వివరాల కోసం క్రీడాకారులు 7207402792 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పామాయిల్ గెలలకు రూ.3.22 కోట్లు విడుదల

దమ్మపేట: పామాయిల్ గెలల డబ్బులు విడుదలయినట్లు టీఎస్‌ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఆగస్టు 14వ తేదీ నుంచి ఇరవైవ తేదీ వరకు అశ్వారావుపేట డివిజన్ పరిధిలో గెలలు తోలిన రైతుల ఖాతాల్లో వీటిని జమవుతాయన్నారు. మొత్తం 710 మంది రైతులకు 4555.129 మెట్రిక్ టన్నుల గెలలకు రూ.3.22 కోట్లు విడుదల అయినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రైతులు దీన్ని గమనంలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

శిథిలమవుతున్న చదువుల అడ్డా

● జిల్లాలో అస్తవ్యస్తంగా గ్రంథాలయాలు ● సెస్‌ను మింగేస్తున్న స్థానిక సంస్థలు
● ఇరు జిల్లాల్లో రూ.8.6కోట్ల బకాయిలు ● వేధిస్తున్న సిబ్బంది కొరత
● రెగ్యులర్ ఉద్యోగులు 34మంది మాత్రమే

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

ఎందరో విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును నిర్ణయించే గ్రంథాలయాలు ఉనికిని కోల్పోతున్నాయి. నిధులు, సిబ్బంది కొరత, వసతుల లేమి వంటి కారణాలతో జిల్లాలోని పలు గ్రంథాలయాలు సమస్యల సుడిలో కొట్టుమిట్టాడుతున్నాయి. వాటికి తోడు స్థానిక సంస్థల నుంచి సెస్ కూడా రాకపోవడంతో అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగిన పుస్తకాలు అందుబాటులో లేవు. భవిష్యత్తులో ఇదే విధంగా కొనసాగితే గ్రంథాలయాల మాట మర్చిపోయే పరిస్థితి వస్తుందన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

సమస్యల వలయంలో...

జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన గ్రంథాలయంతో పాటుగా ఎల్అండ్‌సీ గ్రంథాలయం, మధిర, వైరా, సత్తుపల్లి వంటి పట్టణాలతో కలుపుకుని జిల్లా వ్యాప్తంగా 26గ్రంథాలయాలు ఉన్నాయి. ఆయా గ్రంథాలయాల్లో పుస్తక పఠనానికి ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. ప్రస్తుతం ఆయా గ్రంథాలయాల్లో సమస్యలతో పాఠకులు సతమతమవుతున్నారు. కొన్ని గ్రంథాలయాలు అసలు ఎప్పుడు కూలతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. మరికొన్ని గ్రంథాలయాలను ఇప్పటికే మూసేశారు. పలు గ్రంథాలయాల్లో పాఠకులు కూర్చునేందుకు బల్లలు కూడా లేవు. మరికొన్నింటిలో పుస్తకాలే లేని దుస్థితి .ఆయా గ్రంథాలయాలకు వచ్చేవారు కేవలం న్యూస్ పేపరు చదివి వెళ్లిపోతున్నారు. నూతన పుస్తకాలు కానీ, పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు కావాల్సిన పుస్తకాలుగానీ లేకపోవడంతో విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. పుస్తకాల కొనుగోలు పై ప్రభుత్వం దృష్టిసారించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు అధికారులు చెబుతున్నారు. కల్లూరు గ్రంథాలయం పూర్తిస్థాయిలో మూతపడగా, తిరుమలాయపాలెం, దుమ్ముగూడెం, చంద్రుగొండ, దమ్మపేట, బనిగండ్లపాడు గ్రంథాలయాల శిథిలావస్థలో ఉన్నాయి.

రూ.8.6కోట్లు సెస్ బకాయిలు...

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించే నిధులను పక్కనపెడితే స్థానిక సంస్థల నుంచి వచ్చే నిధులు సైతం రాని పరిస్థితి నెలకొంది. పౌర గ్రంథాలయ చట్టం ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థలు వసూలు చేసిన ఆస్తిపన్నులో రూపాయికి ఎనిమిది పైసలు పన్నుగా సర్‌చార్జ్ రూపంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఆ సంస్థకు చెల్లించాల్సి ఉంటుంది. అంటే స్థానిక సంస్థలు వందకు ఎనిమిది రూపాయలు గ్రంథాలయాలకు చెల్లించాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఆ నిధులు కూడా వచ్చే పరిస్థితి లేదు. 2013-17వరకు ఇరు జిల్లాల నుంచి రూ.8.6 కోట్ల సెస్ రావాల్సి ఉంది. వాటిల్లో గ్రామపంచాయతీల నుంచి రూ.4కోట్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రూ.3.6 కోట్లు, ఇల్లెందు, కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల నుంచి రూ.కోటి వరకు సెస్ బకాయిలు గ్రంథాలయ సంస్థకు రావాల్సి ఉంది. ప్రస్తుతం అవి రాకపోవడంతో జిల్లా గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడిపోతుంది. వాటి అభివృద్ధిని పాలకులు, జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో నీలినీడలు కమ్ముకున్నాయి.


ఖమ్మంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలు

వేధిస్తున్న సిబ్బంది కొరత..

నిధుల కొరతతో అభివృద్ధికి నోచుకోకపోగా ఆయా గ్రంథాలయాలను సిబ్బంది కొరత మరింతగా వేధిస్తోంది. జిల్లాలో మొత్తం 124మంది పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం రెగ్యులర్ పద్ధతిలో కేవలం 34మంది మాత్రమే పనిచేస్తున్నారు. మరో 90పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వీటిలో సీనియర్ అసిస్టెంట్ ఒకటి, గ్రేడ్-2 లైబ్రేరియన్ ఒకటి, గ్రేడ్-3 లైబ్రేరియన్ 25, రికార్డు అసిస్టెంట్ ఎనిమిది, ఆఫీస్ సబ్‌ఆర్డినేట్స్ 13, వాచ్‌మెన్ రెండు, పార్ట్‌టైం వర్కర్లు 32, విలేజ్ లైబ్రేరియన్ ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఉన్న సమస్యలకు తోడు కొందరు అధికారులు తీరు గ్రంథాలయాల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రంథాలయాల నిర్వాహకులు సమయం పాటించకపోవడంతో పాఠకులు వెనక్కు తిరిగి వెళ్లాల్సి వస్తోంది.

ఎన్నెస్పీ నీటి కోసం సీపీఎం ఆందోళన

నాగార్జునసాగర్ ఎర్త్ డ్యాం గేట్లను నెట్టుకొని నదిలోకి వెళ్లిన నేతలు
కృష్ణా జలాల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి : తమ్మినేని, జూలకంటి

నాగార్జునసాగర్(నల్లగొండ): తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న తాగు, సాగు నీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ పిల్లర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. కృష్ణా జలాలకోసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సాగర్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు జిల్లాల రైతులు తీవ్ర సాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రాజెక్టు నీటిమట్టం రోజురోజుకు అడుగంటి పోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి... ఎగువన ఉన్న కర్నాటక ముఖ్యమంత్రితో మాట్లాడి సాగర్‌కు నీటిని తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఆయకట్టు రైతుల ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియజేసేందుకు సాగర్ వద్ద ఈ ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. లక్షలాది ఎకరాల సాగర్ ఆయకట్టు బీళ్లుగా మారడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని మండిపడ్డారు. ధర్నా అనంతరం వారు కార్యకర్తలతో కలిసి ప్రధాన డ్యాంపైకి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గేట్లను తోసుకుని.. ఎర్త్ డ్యాం మీదుగా కృష్ణా నదిలోకి వెళ్లి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీశైలం, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు. సీపీఎం ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాగర్, హాలియా సీఐలు ఆదిరెడ్డి, పార్థసారధి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


సాగర్ వద్ద మానవహారం నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

అయ్యా ! సమస్యలపై చర్చించండి..

రేపు ఖమ్మం కార్పొరేషన్ పాలకవర్గ భేటీ

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో సమస్యలపై చర్చ జరగడం లేదనే విమర్శలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. కేవలం స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు, మేయర్ ఆమోదించిన అంశాలను మాత్రమే అజెండా పెట్టి తుతూమంత్రంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పాలకవర్గ సమావేశాల్లో సమస్యలపై చర్చించకపోవడం, వాటి పరిష్కారానికి ఏం చేయాలో నిర్ణయించక పోవడం పరిపాటిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పడి 17నెలలు కావస్తున్నా ఇంతవరకు సమస్యలపై చర్చించలేదు. కేవలం పాలకపక్షం, ప్రతిపక్షాల వాగ్వాదాలతోనే సరిపోతోంది. చర్చలు జరపకుండా కొన్ని పనులు చేపట్టినా అవి సత్ఫలితాలు ఇవ్వలేకపోయాయి. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. బుధవారం జరిగే పాలక సమావేశంలోనైనా సమస్యలపై చర్చించాలని ప్రజలు కోరుతున్నారు. అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ప్రజాధనం వృథా చేయడాన్ని ప్రజలు తీవ్రంగా గర్హిస్తున్నారు.



ఆర్‌యూబీ పేరుతో రూ.2కోట్లు వృథా..

నగరంలోని సారధీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పేరుతో రూ.2కోట్ల మునిసిపల్ నిధులు వృథా చేశారు. దేవాదాయశాఖకు చెందిన స్థలం విషయంలో వివాదం నెలకొన్నా దానిని పరిష్కరించే ప్రయత్నాలు చేయలేదు. ఈ ఆర్‌యూబీ కోసం ఖమ్మం కార్పొరేషన్ ఖర్చు చేసింది ఏకంగా రూ.2కోట్లు. కాంగ్రెస్ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్‌చౌదరి, యర్రం బాలగంగాధర్ తిలక్ సారధీనగర్ ఆర్‌యూబీ విషయమై గొడవ చేయడం, అధికారుల వెంటబడటంతో ఎట్టకేలకు తూతుమంత్రపు పనులతో ఆర్‌యూబీని ప్రారంభించారు. చిన్నవర్షానికే రహదారి కొట్టుకునిపోయి బ్రిడ్జి నిరుపయోగంగా మారింది.

చెత్తడబ్బాలకు రూ.1.40కోట్లు వృథా..

తడి, పొడి చెత్త సేకరణకు నగరంలో లక్ష కుటుంబాలకు రెండు ప్లాస్టిక్ డబ్బాలు పంపిణీ చేశారు. సదరు డబ్బాలు కొనుగోలు చేసేందుకు కార్పొరేషన్ నిధులు అక్షరాల రూ.1.40కోట్లు ఖర్చుచేశారు. అయితే వీటి కొనుగోలు విషయమై చర్చ కూడా జరగలేదు. చివరకు చెత్త సేకరణ డబ్బాలను ప్రజలు ఇతర అవసరాలకు వాడుతున్నారు. నగరంలో చెత్తసేకరణ అట కెక్కింది. ఫలితంగా రూ.1.40కోట్లు వృథా కావడమేగాక నగరంలో చెత్త సమస్య అలాగే ఉండిపోయింది.

చిన్న వర్షానికే ఇబ్బందులు

నగరంలో చిన్న వర్షానికే రహదారులపై నీళ్లు నిలిచి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లోనే కాకుండా ప్రధాన రహదారుల్లో కూడా నీళ్లు చెరువుల్లా పారుతున్నాయి. ఈ విషయమై పాలకవర్గ సమావేశంలో చర్చించిన పాపాన పోలేదు. ఇలా నగరంలోని ఎన్నో సమస్యలపై పాలకవర్గ సభ్యులు చర్చించాల్సి ఉంది.

'పోల్'వార్‌కు.. తటస్థులు సై..!

రాజకీయ రంగప్రవేశానికి పలు రంగాల ప్రముఖుల ఆరాటం
పార్టీ ఏదైనా పోటీకి సిద్ధమంటున్న ఆశావహులు
ముందస్తు వ్యూహాలతో కార్యక్రమాలు..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)



ఏ ఎన్నికలైనా రాజకీయ పార్టీలు తమ పార్టీలోని సీనియారిటీతో పాటు ప్రజాసంబంధాలు కలిగిన నాయకులను బరిలోకి దించుతాయి. కొన్ని సందర్భాలలో పార్టీలతో సంబంధం లేని వ్యక్తులు కూడా ఆయా పార్టీల తరుపున పోటీ చేస్తారు. అయితే గత కొంతకాలంగా ఇలా తటస్తుల రాజకీయ రంగ ప్రవేశాలు పెరిగిపోతున్నాయి. ఎన్నికల తరుణంలో ఏదో ఒక పార్టీలో చేరి టికెట్లు తన్నుకుపోతున్నారు. ఇలా పోటీచేసి గెలిచిన వారిలో కొందరు ఆయా పార్టీల్లోనే ఉంటుండగా మరికొందరు పరిస్థితులను జెండాలు మార్చేస్తున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఇంకా రెండేళ్ల సమయం ఉండగా జిల్లా రాజకీయాల్లో తటస్తులు ఇప్పటినుంచే తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ముందస్తు వ్యూహాలు రచిస్తున్నారు. పార్టీ ఏదైనా పర్వాలేదు. పోటీ చేయాలన్నదే లక్ష్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రధాన పార్టీల ముఖ్య నేతలతో టచ్‌లో ఉంటూ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నేతలు, ఆర్థిక పలుకుబడి ఉన్న పలువురు ప్రముఖులు ఈ సారి జిల్లా రాజకీయాల్లో తెరపైకి వచ్చేందుకు ఇప్పటి నుంచే తెరచాటు ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం లోక్‌సభ, అసెంబ్లీ స్థానంతోపాటు కొత్తగూడెం సీటు, రిజర్వుడ్ నియోజకవర్గాలపైనా తటస్తులు గురిపెట్టారు. ఇందుకోసం స్వచ్ఛంద సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినాయకచవితి, దసరా ఉత్సవాలకు ఆర్థిక సహకారాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో ఈసారి తటస్తుల నుంచి టికెట్లు ఆశించే వారి సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఇందుకోసం ఇప్పటి నుంచే తమ పేరును ప్రచారం చేసుకునేందుకు ఆయా పద్ధతుల్లో ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇలాంటి ఆశావహులు ప్రతీ పార్టీ ముఖ్య నేతలతో టచ్‌లో ఉండటంతో చివరికి ఏ పార్టీ నుంచి పోటీచేస్తారనే విషయంమ్మై చర్చ సాగుతోంది. ఖమ్మం లోక్‌సభ విషయంలో కూడా కొందరు తటస్థులు ప్రధానపార్టీ నుంచి బరిలో ఉండేందుకు తమ పేర్లను ప్రచారంలో తెచ్చుకుంటున్నారు. ఇక జిల్లాలో ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలపైనా తటస్థులు గురిపెట్టారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో టికెట్ ఆశిస్తున్న ఉద్యోగి ఒకరు ఎన్నికల్లో పోటీచేయాలంటే డబ్బు కావాలన్న లక్ష్యంతో నకిలీ పాసు పుస్తకాల రుణాల చెల్లింపు కుంభకోణంలో చిక్కుకున్నారు. ఆయన వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ నుంచి బరిలో నిలవాలనే ప్రయత్నాల్లో చివరికి ఉన్న ఉద్యోగానికే ఎసరు తెచ్చుకున్నారు. జనరల్ నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్థికంగా స్థిరపడిన పలువురు పార్టీలతో సంబంధం లేకపోయినా ఏదో ఒకపార్టీ టికెట్ పొంది చట్టసభలకు వెళ్లేందుకు సై అంటున్నారు.

కొందరికి మోదం.. కొందరికి ఖేదం...

ఖమ్మం పార్లమెంటు నుంచి తటస్తులుగా రాజకీయాల్లోకి వచ్చి నామ నాగేశ్వరరావు ప్రస్తుతం ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల వరకు ఇటీవల కాలంలో ఖమ్మం నుంచి పువ్వాడ అజయ్‌కుమార్ గత ఎన్నికల్లో గెలుపొందగా అంతకుముందు వైరా నుంచి డాక్టర్ చంద్రావతి విజయం సాధించారు. 1999 లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా టీడీపీ నుంచి తటస్థురాలిగా మద్దినేని స్వర్ణకుమారి, ఎంపీడీవో రాజీనామా చేసి ఎన్నికల తరుణంలో పోటీ నిలిచి స్వల్ప తేడాతో పరాజయం చెందారు. ఇప్పటికీ ఆమె టీడీపీలోనే కొనసాగుతున్నారు. గతంలో తటస్థురాలిగా కొత్తగూడెం నుంచి పోటీచేసిన నాగవాణి భద్రాచలం నుంచి పోటీచేసిన చిచ్చడి శ్రీరామమూర్తి ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల బరిలో దిగి కొత్త వచ్చేవారిలో ఉత్సాహం నింపారు.

31న మండల పరిషత్ సమావేశం

మధిర: మధిర మండలపరిషత్ సర్వసభ్య సమావేశం 31వతేదీ మధ్యాహ్నం 2గంటలకు మండలపరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో పి.ఆల్బర్ట్ సోమవారం తెలిపారు. అన్నిశాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమశాఖల ప్రగతినివేదికలను తెలుగులో ఏ4 సైజులో ఒక పేజీకి మించకుండా తయారు చేసి 29వతేదీలోపు కార్యాలయంలో అందజేయాలని కోరారు. అలాగే అధికారులందరూ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని సూచించారు.

మధిరలో టాస్క్‌ఫోర్స్ దాడులు

గడువు తీరిన నాణ్యత లేని వస్తువుల సీజ్

మధిర: టాస్క్‌ఫోర్స్ సీఐ సదానిరంజన్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం మధిరలోని ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా డేట్ అయిపోయిన, నాణ్యత లేని వస్తువులను సీజ్‌చేశారు. ఆత్కూరులోని అక్షయఫుడ్స్, ఎపెక్స్ బయోసైన్స్ స్మాల్‌కేర్స్ ఇండస్ట్రీస్ సంస్థలపై టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం దాడులుచేశారు. ఈసందర్భంగా ఆయా కంపెనీలో తయారుచేస్తున్న సబ్బులు, డిజర్జంట్ పౌడర్, పెర్ఫ్యూమ్స్‌కు సంబంధించిన ప్రొడక్టులను వారు పరిశీలించారు. వాటిల్లో నిబంధనలకు విరుద్ధంగా డేట్ అయిపోయిన, నాణ్యతలేని వస్తువులు ఉండటాన్ని గుర్తించి సీజ్ చేశారు. ఈ వస్తువులను అమ్మకాలను నిలిపివేసి తదుపరి చర్యలు చేపట్టేందుకు టౌన్ ఎస్ఐ తిరుపతి రెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.


తనిఖీచేస్తున్న టాస్క్‌ఫోర్స్ సీఐ సదానిరంజన్, తయారైన వస్తువులు, రికార్డుల సీజ్

నాగర్జునసాగర్ ధర్నాలో బోనకల్ సీపీఎం ప్రజాప్రతినిధులు

బోనకల్: కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి సాగర్ జలాశయం నిండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నాగర్జునసాగర్‌లో నిర్వహించిన ధర్నాలో బోనకల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరావు, జడ్పీటీసీ బాణోతు కొండ, మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావులు ఆందోళన నిర్వహించిన వారిలో ఉన్నారు.ప్రస్తుతం సాగర్‌మట్టం 501అడుగులు మాత్రమే ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి పొరుగు రాష్ట్రాలతో చర్చించాలని వారు విజ్ఞప్తి చేసారు.

టీమాస్ సదస్సును జయప్రదం చేయండి

ముదిగొండ: ముదిగొండలో గురువారం జరిగే టీమాస్ సదస్సును జయప్రదం చేయాలని టీమాస్ జిల్లా టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు మన్సూర్ కోరారు.. సోమవారం పద్మశాలిసంఘం మండల అధ్యక్షుడు మేకా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భౌతిక, సామాజిక పరిస్థితుల్లో తేడాలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకురాలు బండి పద్మ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి నర్సింహారావు, దేవపొంగు వెంకటేశ్వర్లు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం అంజయ్యగౌడ్, కేవీపీఎస్ మండల నాయకులు బంకా మల్లయ్య, పీసీ.వీరస్వామి, బట్టు పురుషోత్తం పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మరిచిపోయారా..?


మెట్లకింద పేరుకుపోయిన చెత్తచెదారం

ముదిగొండ: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాల్లో పాటించిన దాఖలాలు లేవు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమిదే.. స్థానిక ఇందిరాక్రాంతి పథకం, జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కార్యాలయాలు ఒకేచోట ఉంటాయి. ఇందులో భాగంగా మెట్ల కింద పాడైపోయిన పుస్తకాలు, చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈదృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

మండపాల వద్ద పూజలు.. పలు చోట్ల ఊరేగింపులు


రాయపట్నంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న టౌన్ ఎస్ఐ,


ఊరేగింపుగా తరలి వెళుతున్న వినాయకుడు

మధిర టౌన్: మధిర పట్టణంలో ఓవైపు వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహిస్తుండగా మరోవైపు వినాయకుడు నిమజ్జనానికి తరలివెళ్తున్నాడు. సోమవారం నాల్గోరోజు కావడంతో పట్టణంలోని కొన్ని మండపాల వద్ద నెలకొల్పిన వినాయకుళ్లను నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మధిర రాయపట్నం సెంటర్లోని గ్రామరాశి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై చేర్చి డప్పువాయిద్యాలు, మేళతాళాల మధ్య నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకువెళ్లి మధిర నదిలో నిమజ్జనం చేశారు. అలాగే మధిర రైల్వేగేట్ వద్ద ఏర్పాటుచేసిన అతిపెద్ద వినాయకుడు విగ్రహం మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

మధిర మండలం రాయపట్నం గ్రామంలోని మెయిర్‌రోడ్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టౌన్ ఎస్ఐ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఊరేగింపులో డప్పుకళాకారుల ప్రదర్శన

బోనకల్‌లో: మండలంలోని అన్ని గ్రామాలలోని గణేష్ విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలను భక్తులు అత్యంత భక్తి, శ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.విగ్రహాలను అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసారు.భక్తిగీతాలతో పండుగ వాతావరణం గ్రామాలలో నెలకొంది.

వర్షంతో మండల క్రీడలు వాయిదా


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: సోమవారం నుంచి వెంకటాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో జరగాల్సిన మండలస్థాయి పాఠశాల క్రీడలు వర్షం కారణంగా వాయిదాపడినట్టు సోమవారం ఎంఈవో మురళీమోహన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలించి పొడిబారిన తర్వాత క్రీడల తేదీలను ప్రకటి స్తామన్నారు. మీనవోలు గ్రామంలో శ్రీభాస్కర మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సెన్‌ను డా.రాజు, డా.వినయ్ ఆనంద్ వైద్యసబ్బందితో కలసి అందించారు.

రేపు రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

మధిర టౌన్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక 30వతేదీ మధిర నగరపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10.30గంటలకు జరుగుతుందని కమిషనర్ రాజారావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను డ్రాద్వారా వారి సమక్షంలోనే ఎంపిక చేయటం జరుగుతుందన్నారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీలు

బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్న కార్యకర్తలు

మధిర: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ టీడీపీ నాయకులు సోమవారం మధిరలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నాయకత్వంలో టీడీపీ శ్రేణులు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోకర్ల చంద్రం, చేకూరి శేఖర్‌బాబు, వి.శ్రీనివాసరావు, మాదల రామారావు, గడ్డం రమేష్, ఎం.రాణి, పర్మి బెంజిమెన్, కృష్ణారావు, మేడా వెంకటేశ్వరరావు, కాశీరావు, పాశం రామనాథం పాల్గొన్నారు.

బోనకల్‌లో: నంద్యాల ఉపఎన్నికలలో టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించడంపట్ల టీడీపీ మండలాధ్యక్షుడు తన్నీరు రవి హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తంచేసిన వారిలో టీడీపీ నాయకులు బందం రంగయ్య, తుళ్లూరి కొండలు, సాదినేని కొండలు, సాదినేని హన్మంతరావు, బందం హుస్సేన్, రావుట్ల సత్యనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు, బాగం రమేష్, పారా కోటేశ్వరావు, ఉద్దండు తదితరులున్నారు.



మధిరలో విజయోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న రామనాథం, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేస్తూ

ఎర్రుపాలెంలో: నంద్యాలలో టీడీపీ భారీ మెజారిటీతో గెలవడంతో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు సామేలు, సామినేని రామారావు వెంకటేశ్వరరెడ్డి మోహన్‌రావు, కత్తులు, సత్యనారాయణ రాజారావు పాల్గొన్నారు.

చింతకానిలో: మండల కేంద్రంలోని చింతకాని బస్‌స్టాండ్ సెంటర్‌ల్లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నున్న తాజ్‌ద్దీన్ నాయకులు నన్నక గోపాల్‌రావు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, మల్లేల సత్యనాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఎర్రుపాలెంలో టీడీపీ నాయకుల సంబరాలు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	ఫిదా
● వాసవి	అర్జున్‌రెడ్డి

నేటినుంచి మండలస్థాయి క్రీడలు

వైరా: వైరా ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నుంచి మూడురోజులపాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని ఈ క్రీడల కన్వీనర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పారుపల్లి జయలక్ష్మి తెలిపారు. 29నుంచి 31 వరకు బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తామన్నారు. 29వతేదీ ఉదయం పదిగంటలకు క్రీడలు ప్రారంభమవుతాయని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సినిమాలు

వైరా- వాసవీ
నేనే రాజు- నేనే మంత్రి

ఏన్కూరు- లక్ష్మీనరసింహా
నేనే రాజు- నేనే మంత్రి

పక్షాళన కోసమే భూ సర్వే

రైతు సమితులను పారదర్శకంగా ఏర్పాటుచేయాలి

అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే స్పష్టీకరణ

వైరా: సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సమన్వయసమితుల ఏర్పాటుతో భూముల రికార్డుల ప్రక్షాళన జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ పేర్కొన్నారు. నియోజకవర్గస్థాయిలోని వ్యవసాయశాఖ అధికారులతో సోమవారం తన క్యాంపు కార్యాలయంలో రైతు సమన్వయసమితుల ఏర్పాటుపై సమీక్షించారు. రైతుసమితులను పారదర్శకంగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్నివర్గాల వారు ఉండేవిధంగా తగు చర్యలు తీసుకొని ఏర్పాటుచేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 70రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, ఒక్కో రెవెన్యూ గ్రామానికి సెప్టెంబర్ తొమ్మిదినాటికి రైతుసమన్వయసమితుల ఏర్పాటు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. వైరా నియోజకవర్గంలో ప్రస్తుతం సమగ్రభూసర్వే ద్వారా 1,28,710ఎకరాల భూములు ఉన్నాయని, 50,128రైతులు సేద్యం చేస్తున్నారని వ్యవసాయశాఖ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. వ్యవసాయ అనుభవం ఉన్న రైతులతో పారదర్శకంగా రైతు సమన్వయసమితులు ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో వ్యవసాయశాఖ వైరా అసిస్టెంట్ డైరెక్టర్ శోభన్‌బాబు, వైరా, ఏన్కూరు, కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండల వ్యవసాయశాఖ అధికారులు పవన్‌కుమార్, బాలాజీ, అరుణజ్యోతి, ఉమామహేశ్వర్‌రెడ్డి, నారెడ్డి తిరుపతిరెడ్డి, వైరా తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

మండలం	రెవెన్యూ గ్రామాల	సాగుభూమి	రైతులు
వైరా	22	22,883	8,736
కొణిజర్ల	18	33,676	14,051
ఏన్కూరు	11	26,231	8,479
కారేపల్లి	11	25,213	10,929
జూలూరుపాడు	08	20,707	7,933
నియోజవర్గంలో	**70**	**1,28,710**	**50,128**


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి: ఎమ్మెల్యే

రైతు సమన్వయసమితి ఏర్పాటులో అన్ని వర్గాల వారి ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే మదన్‌లాల్ స్పష్టం చేశారు. వైరాలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కొంతమంది రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సమితుల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలోని 65మందికి సీఎంఆర్ఎఫ్ కింద విడుదలైన రూ.తొమ్మిదిలక్షల ఆర్థికసాయం చెక్కులను పంపిణీ చేశారు. పార్టీ సభ్యత్వ జీవిత బీమా

షార్ట్ సర్క్యూట్‌తో కూరగాయల షాపు దగ్ధం

కారేపల్లి: కారేపల్లిలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఓ కూరగాయల దుకాణం షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. బాదితుడి వివరాల ప్రకారం ఆదివారం రాత్రి షాపు బంద్‌చేసి ఇంటికెళ్లామని, అర్ధరాత్రి సమయంలో షాపునుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయని బాదితుడు గంగరబోయిన సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశాడు. దుకాణంలో కూరగాయలతో పాటు నగదు కూడ దగ్ధమైందన్నారు. సుమారు రూ.15వేలు నష్టవాటినట్టు బాదితుడు తెలిపారు.

రేపు, ఎల్లుండి మండలస్థాయి క్రీడలు

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట హైస్కూల్లో మండలస్థాయి క్రీడా పోటీలు ఈనెల 30,31తేదీల్లో జరుగుతాయని కన్వీనర్ ఉమాశంకర్ తెలిపారు. 30న జూనియర్, సీనియర్స్ విభాగాల్లో బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. 31న బాలురకు జూనియర్, సీనియర్స్ విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. అయితే విద్యార్థులందరూ ఆయా పాఠశాలల నుంచి స్టడీసర్టిఫికెట్లు తీసుకురావాలని ఆయన కోరారు.

బేకరీల్లో శాంపిళ్ల సేకరణ

వైరా: వైరాలోని పలు బేకరీల్లో సోమవారం సీఐ నాయుడు మల్లయ్యస్వామి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బేకరీల్లో నెయ్యి తయారీ, తినుబండారాలు తయారుచేసే పదార్థాల నుంచి శాంపిళ్లు సేకరించారు. వాటి నాణ్యతప్రమాణాల పరీక్ష కోసం ఖమ్మం పంపించారు. తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్, బోనకల్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో వినతి

కారేపల్లి: మండల పరిధిలోని చీమలపాడు పంచాయతీలో సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సోమవారం ఖమ్మంలో జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. చింతలతండా, నానునగర్‌తండా, బోటితండా,స్టేషన్‌చీమలపాడు గ్రామస్థులు వినతిపత్రం ఇచ్చారు. తమపంచాయతీలో అభివృద్ధి జరగడంలేదన్నారు. చీమలపాడును రెండు పంచాయతీలుగా విభజించాలని, వినతిపత్రంలో కోరారు.


వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

విమోచనదినం అధికారికంగా నిర్వహించాలి: బీజేపీ

ఏన్కూరు: ఏన్కూరు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో అధికారులకు పలు వినతిపత్రాలు అందాయి. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు కొవ్వూరి నాగేశ్వరరావు, రాజయ్య, రమేష్, తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు. ఆదివాసీ సంక్షేమపరిషత్ ఆధ్వర్యంలో కూడా పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. చంద్రయ్యదొర, కృష్ణారావు, సుధీర్‌కుమార్, శ్రీకాంత్, వినోద్, నాగేశ్వరరావు, నర్సింహారావు, భద్రమ్మ, శివలీల, మమత పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారుల వినూత్న ప్రచారం

ఏన్కూరు: ఆర్టీసీ లాభాల్లో నడిచేందుకు, ప్రయాణీకుల సంక్షేమానికి అధికారులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. షౌట్ అండ్ లోడ్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ బస్టాఫ్‌ల్లో బస్సులను ఆపి ప్రయాణికులను పిలిచి బస్సులు ఎక్కించుకుంటున్నారు. ఏన్కూరు ప్రధాన సెంటర్లో కొత్తగూడెం నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న బస్సులను ఆపి ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ శ్రీకృష్ణ, డిపో మేనేజర్ ఎస్ఎన్.రావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సిబ్బంది జమాలుద్దీన్ పాల్గొన్నారు.

'పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి'

కొణిజర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కొణిజర్ల పీహెచ్‌సీ డాక్టర్‌కు మండల ఏఐవైఎఫ్, ఏఐటీయుసీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు సత్యనారాయణ, వేమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, సైదాబాబు, విరేష్, నాగరాజు, రామకృష్ణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి: పీడీఎస్‌యూ

కారేపల్లి: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ జూనియార్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లా సహాయ కార్యదర్శి డి. అంజి, అన్వేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు మూడెకరాల సాగుభూమి ఇవ్వాలి: వ్యకాస

వైరా: ఎన్నికల హామీ ప్రకారం దళితులకు మూడెకరాల సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యకాసం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా నాయకుడు కె.నర్సయ్య మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ రవికుమార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బాజోజు రమణ, సుంకర ఉదయభాస్కర్, తుమ్మల జాన్‌పాపయ్య, మంచల జయరావు పాల్గొన్నారు.

నంద్యాలలో విజయంతో టీడీపీ సంబరాలు

వైరా: ఏపీలోని నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయంతో ఖమ్మంజిల్లా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. టీడీపీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఆతర్వాత వైరాలోని ప్రధాన రహదారుల్లో బాణాసంచా కాల్చుతూ ప్రదర్శన చేశారు. రెండుచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. తెలుగుయువత మండలకమిటీ అధ్యక్షుడు చెరుకూరి కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చారు. నంద్యాల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, పట్టణ కార్యదర్శి కిలారు సురేందర్, చెరుకూరి కిరణ్, నాయకులు మందడపు మధుసూదన్‌రావు, చావా రాధాకృష్ణ, నారాయణ, బొర్రా వినోద్, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, రాచకొండ సాయి, వల్లెపు అంజీరావు, దినేష్, బండి కృష్ణప్రసాద్, కాంతారావు, సూర్యదేవర వెంకటకృష్ణ, నారాయణరావు, పర్సా రామకృష్ణ, బ్రహ్మం, కర్లకంటి శ్రీను, గింజుపల్లి జనార్ధన్, రాణి, ధర్మయ్య పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న టీడీపీ శ్రేణులు, స్వీట్లు పంచుకుంటున్న నాయకులు

నిమజ్జనాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

తహసీల్దార్, సీఐ

వైరా: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రవికుమార్, సీఐ నాయుడు మల్లయ్యస్వామి స్పష్టం చేశారు. వైరా తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన నిమజ్జన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఉదయం ఏడెనిమిది గంటలకే పూజా కార్యక్రమాలు ముగించి విగ్రహాలను సాయంత్రం ఆరుగంటల్లోగా నిమజ్జనం చేయాలని స్పష్టం చేశారు. నిబంధనలకులోబడి నిర్వహించుకోవాలని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్, వైరా ఇన్‌చార్జ్ ఎంపీడీవో నాగేశ్వరరావు, గిర్థావర్‌లు పాల్గొన్నారు.

పర్యావరణంపై కేంద్రానికి నివేదిక అందజేస్తాం

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి
ఇరుజిల్లాల్లో ముగిసిన ఎంపీల బృందం పర్యటన

సారపాక: పర్యావరణ పరిరక్షణకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని, దీనిపై పార్లమెంటుకు నివేదిక అందజేస్తామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ రేణుకా చౌదరి అన్నారు. సోమవారం కమిటీ బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలోని తాళ్ల గొమ్మూరు సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీసీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల వ్యర్థాలతో నదీ జలాలు కలుషితమవుతున్నాయని, నీటి కాలుష్యం మా దృష్టికి వచ్చిందని ఆమె వివరించారు. తద్వారా చర్మ సంబంధిత వ్యాధులు వ్యాపిస్తున్నామన్నారు. ఈ పర్యటన ద్వారా ప్రైవేటు సంస్థలు సీఎస్ఆర్ నిధులు ఏ విధంగా ఖర్చు చేస్తున్నాయి.., ఇంకా ప్రజలసమస్యలు తెలుస్తున్నాయన్నారు. అడవులు నరకడం వల్ల పర్యావరణ పరిరక్షణ సమతుల్యం దెబ్బతింటోందన్నారు. స్వచ్ఛ పర్యావరణమే భావి తరాలకు మనమిచ్చే ఆస్తి అని అన్నారు. తాళ్ల గొమ్మూరు ప్రజలు కమిటీకి సమస్యలు విన్నవించారు. స్టాండింగ్ కమిటీ సభ్యుల రెండురోజుల పర్యటన సోమవారంతో ముగిసింది.



తాళ్లగొమ్మూరులో బోరు నీటిని పరిశీలిస్తున్న రేణుక

తాళ్లగొమ్మూరును సందర్శించిన స్టాండింగ్ కమిటీ

పారిశ్రామిక ప్రాంతానికి ఆనుకొని ఉన్న సారపాక పంచాయతీ పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలించింది. గ్రామంలో పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడిన వ్యర్థ నీరు నిల్వ ఉండే ప్రదేశాన్ని, బోరునుంచి వచ్చే నీటిని పరిశీలించారు. ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆమె తెలిపింది. స్వచ్ఛమైన తాగునీరు ఆ గ్రామానికి అందజేయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు.

హెవీవాటర్ ప్లాంటు సందర్శన

అశ్వాపురం: సైన్స్, సాంకేతిక, పర్యా వరణం అటవీ అనుమతులకు సంబంధిం చిన తాము అధ్యయనం చేసిన నివేదిక లను పార్లమెంటుకు అందజేసి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రేణుకా చౌదరి వెల్లడించారు. సోమవారం ఆమె నేతృత్వంలోని 15మంది ఎంపీల బృందం హెవీవాటర్‌ప్లాంటును సందర్శిం చింది. ఈ సందర్భంగా ప్లాంటు పరిపాలన భవనంలో ప్లాంటు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై టెక్నాలజీ పర్యావరణ వివ రాలను తెలుసుకున్నారు. అనంతరం విలేక రులతో ఆమె కొద్దిసేపు మాట్లాడారు. ప్లాం టుకు సంబంధించి తాము పరిశీలించిన అంశాలను ఇప్పుడే బయటకు తెలియజేయ కూడదని ప్లాంటు డీఏఈలో అంతర్భాగమన్నారు. అనంతరం ప్లాంటులోని సోలార్, క్యాప్టివ్ పవర్ ప్లాంటును సందర్శించారు.



రామాలయంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు

రామాలయాన్ని దర్శించిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

భద్రాచలం: భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయాన్ని సోమవారం పర్యావరణ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అంతకుముందు ఆలయ ప్రాశ స్త్యాన్ని అర్చకులు వివరించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న రుష్యమూకం మ్యూజియాన్ని వారు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యు లు రంగసాయి ఆర్కే, బాల సుబ్రహ్మణ్యం, పంకజ్, నానాబాహు ఫల్గుణరావు పటోలే, సీహెచ్ సుక్‌రారీ సింగ్ యాదవ్, విక్రమ్ షిండి, ఎస్కే పాటిల్, ప్రసన్నాచార్య, నామదేవర ప్రసాద్, టీఎన్ పాండే, ఎస్పీ సింగ్ పరిహార్, రాజీవ్ సక్సేనా, హరీష్ కుమార్, బీమ్‌సింగ్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్

వైద్యసేవలు విస్తృత పరచాలి

- జిల్లా ఆస్పత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్
- వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలి..

ఖమ్మం కలెక్టరేట్: జిల్లాలో వైద్యసేవలను మరింత విస్తృత పరచి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఆస్పత్రుల అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా అవసరమయ్యే వైద్యసేవలను అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో నూరుశాతం ప్రసవాలు జరిగేలా గర్భిణులను అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ద్వారా చైతన్య పరిచి నమోదు చేయించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు శారీరక ఆరోగ్య పరీక్షలతోపాటు కంటి పరీక్షలను విధిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చే రోగులకు అవసరమైన వైద్యపరీక్షలు చేయాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు నిరుపయోగంగా ఉన్న బావులు, మురికి గుంతలను సత్వరమే మూయించాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు అందిస్తున్న కేసీఆర్ కిట్ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నారు. ప్రోత్సాహకాన్ని అందించేందుకు బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డులో సవరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేయాలన్నారు. తీవ్రమైన జబ్బులకు సంబంధించి ప్రత్యేక నిపుణులతో వైద్యసేవలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వైద్య అధికారి, ఏఎన్ఎంలు తమ పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ వైద్యాన్ని అందించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశ్రీ కేసులను సాంకేతిక నివేధికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. 108,104 వైద్యసేవలను విస్తృత పరచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో శిక్షణ కలెక్టర్ జి.హన్మంత్ కొడింబా, డీఆర్వో శివశ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, మదన్‌సింగ్, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, డీపీవో శ్రీనివాసరెడ్డి, జిల్లా మలేరియా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ వ్యాపారుల నిరవధిక దీక్ష విరమణ

- జీఎస్టీని తగ్గించేందుకు కృషి చేస్తామని బీజేపీ నేతల హామీ
- శిబిరాన్ని సందర్శించిన బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్

ఖమ్మం టౌన్: బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు ఇచ్చిన హామీమేరకు మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రానైట్ అసోసియేషన్ నేతలు సోమవారం సాయంత్రం దీక్షలు విరమించారు. బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్‌తోపాటు గ్రానైట్ సంస్థల అధినేత వద్దిరాజు రవిచంద్ర గ్రానైట్ అసోసియేషన్ నేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కేంద్రప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమలపై విధించిన 28 శాతం జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించాలనే డిమాండ్‌తో గ్రానైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేముల రవికుమార్, నాయకులు పారా నాగేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, తమ్మినేని వెంకట్రావ్, పాటిబండ్ల యుగంధర్, జొన్నలగడ్డ రవికుమార్, బాలాజీ ప్రసాద్, అశోక్, కఠారి, నజీర్ శనివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కాగా సోమవారం సాయంత్రం బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు గెంటేల విద్యాసాగర్‌లతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి మధుసూదన్‌రావు, నాయకులు పుసు చారి, నరేందర్, బుగ్గవీటి శ్రీధర్, వజినేపల్లి శ్రీనివాసరావు తదితర నేతలతో చర్చలు జరిపారు. వచ్చే నెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లో జీఎస్టీ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో గ్రానైట్ పరిశ్రమలపై విధించిన జీఎస్టీని తగ్గించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించని పక్షంలో బీజేపీ రాష్ట్రశాఖ పక్షాన తామే దీక్షలు చేపడతామని బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్ హామీనివ్వడంతో గ్రానైట్ వ్యాపారులు ఆమరణ నిరాహార దీక్ష విరమించారు. అంతకుముందు దీక్ష శిబిరాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఎన్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సందర్శించి సంఘీభావం తెలిపారు.

తెలుగుతోనే వెలుగు

- భాష ఔన్నత్యానికి 'సంస్కృతి గౌతమి' కృషి
- సాంస్కృతిక పోటీల నిర్వహణ..
- విజేతలకు బహుమతుల అందజేత





పాశ్చాత్య పోకడల్లో భాగంగా నేటితరం మాతృభాషను మరచిపోతోంది. ఇతర భాషలపై మోజుతో తెలుగును చిన్నచూపు చూస్తోంది. చిన్నతనంలోనే తల్లిదండ్రులు కూడా మాతృభాషపై అవగాహన కల్పించకపోవడం కూడా ఇందుకు మరో కారణం. రాబోయే తరంలో మాతృభాషను మరచిపోయే ప్రమాదం ఏర్పడిదంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో మాతృభాష పరిరక్షణకు సంస్కృతులకు సమ్మేళనమైన హెవీవాటర్‌ప్లాంట్ గౌతమీనగర్ కాలనీలో భారజల ఉద్యోగి డాక్టర్ రాం ప్రసాద్ నేతృత్వంలో సంస్కృతి గౌతమి సంస్థను ఏర్పాటుఉ చేశారు. తెలుగు పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సంస్థ చేస్తున్న కార్యక్రమాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

\- అశ్వాపురం

భాషపై అనురక్తి

ఆనందం, ఆహ్లాదాల మేళవింపుతో పాటు తెలుగుభాష పట్ల అనురక్తి, సంస్కృతిపై గౌరవం పెంచుతూ ఆదర్శంగా నిలుస్తోంది అశ్వాపురం గౌతమీ సంస్కృతీ. 2010 ఉగాది నాడు సంస్థ ప్రారంభమైంది. భిన్న సంస్కృతులకు నెలవైన గౌతమీనగరంలో సాహిత్య పూదోటను పండిస్తోంది. బాల్యంలోనే సంగీతం పట్ల అభిరుచిని పెంపొందించేందుకు 'గానగోపాలం' నిర్వహిస్తోంది. వేసవిలో మహిళలకు లలిత సంగీత శిబిరాలు, పండుగలు, పర్వదినాల నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలు, సహస్ర గళనామార్చనలు, గాన సమ్మేళనాలు, స్వర నీరాజనాలు నిర్వహిస్తూ అలరిస్తోంది.

భాషపై మమకారం

సంస్థ ఆధ్వర్యంలో వివిధ సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రవచనాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మాతృభాషపై జిజ్ఞాస పెంపొందించేందుకు పద్యాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. ప్రతి ఉగాది రోజున కాలనీలో ప్రముఖ కవులతో అష్టావధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చాగటి కోటేశ్వరరావు, గరికపాటి నర్సింహారావు, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు వంటి కవులను ఆహ్వానించి వారితో అవధానాలు సంగీత కచేరీలు నిర్వహిస్తున్నారు. మాతృభాష ప్రాముఖ్యాన్ని వివరింపజేస్తున్నారు. ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నారు.

అబాలగోపాలం అలరించేలా..

సంక్రాంతి పండుగ సమయంలో మహిళలకు ముగ్గులు, పిండివంటల పోటీలు నిర్వహిస్తున్నారు. మన వేషధారపై కూడా పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తుండటం గమనార్హం. గతంలో పోటీల్లో పదుల సంఖ్యల్లో పాల్గొనగా.. ఇప్పుడా సంఖ్య వందలకు చేరుకుంటోందని నిర్వాహకులు అంటున్నారు. శ్రీకృష్ణాష్టమి సమయంలో చిన్నారుల చేత కృష్ణుడి వేషధారణలు వేయిస్తున్నారు. ఉట్టు కొట్టిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించేలా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు.



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సంస్కృతి గౌతమి నిర్వాహకులు

తాటాకుల మీద రాసిన వేమన పద్యాలను తెలుగు భాష గొప్పతనాన్ని గుర్తించిన బ్రౌన్ అనే మహాశయుడు సేకరించి.. పుస్తకాలుగా ముద్రించి భావితరాలకు అందించారు. కొన్ని మత గ్రంధాలు, నిఘంటువులను తెలుగులోకి అనువదించి బ్రౌన్ తెలుగు భాష సేవలో తరించారు. గిడుగు రామ్మూర్తి కూడా తెలుగు భాష ఔన్నత్యానికి ఎనలేని కృషి చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తుకు తెలుగు భాష దినోత్సవం నిర్వహిస్తున్నారు.

తెలుగు భాష ఔన్నత్యానికే: నిర్వాహకులు

ప్రస్తుతం సమాజం నూతన పోకడలు పోతోంది. ఇందులో భాగంగా మాతృభాష దకనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పాఠశాల విద్య తర్వాత అధిక మార్కుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు మాతృభాషను వదిలివేసి సంస్కృతం వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా తెలుగు భాష కనుమరుగవుతోంది. దీనిపై మేల్కొలిపేందుకు సంస్కృత గౌతమీ స్థాపించాం. మా వంతు మాతృభాష పరిరక్షణకు కృషి చేస్తున్నామని సంస్థ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

మాతృభాషతోనే విజ్ఞానం, వికాసం

- భారజల కర్మాగార ఉద్యోగుల మనోగతం

అశ్వాపురం: మాతృభాషతోనే విజ్ఞానం, వికాసం కలుగుతాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల నేర్చుకోవడం అనివార్యమైంది. నష్ట తీవ్రతను గుర్తించని ప్రభుత్వాలు ఆంగ్లానికే పెద్దపీట వేస్తున్నాయి. ఆ పద్ధతి మంచిది కాదంటున్నారు అశ్వాపురంలోని భారజల కేంద్ర ఉద్యోగులు. దేశంలోని వివిధ ప్రాంతాల వ్యక్తులు ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాష పరిరక్షణకు ఎలాంటి కృషి చేస్తే బాగుంటుంది? దాని వల్ల భవిష్యత్ తరాలకు ఎలాంటి ఉపయోగాలు ఒనగూరుతాయి? వంటి విషయాలపై వారు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

విద్యాస్థాయి నుంచే అవగాహన కల్పించాలి

ఎస్సీ సాహు, ఒడిశా



మాతృభాషపై విద్యాస్థాయి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. మేం మా భాషలోనే ఒడియాలోనే విద్యాబుద్ధులు నేర్పించుకొంటాం. ప్రభుత్వ నిబంధనలు కూడా అలానే ఉన్నాయి. ఉద్యోగ రీత్యా వివిధ ప్రదేశాలకు వెళుతుండటంతో ఆయా భాషలను కూడా నేర్చుకుంటున్నాం. నేను తెలుగును అనర్గళంగా మాట్లాడగలను.

ఇతోధికంగా నిధులు మంజూరు చేయాలి

లోకేంద్ర సింగ్, ఉత్తరప్రదేశ్



నా విద్యాభ్యాసం మొత్తం మాతృభాష హిందీ లోనే కొనసాగింది. ఆంగ్లంపై మోజుతో కొందరు మాతృభాషలను పక్కన పెడుతున్నారు. ఇది మంచి పద్ధతికాదు. మాతృభాషల పరిరక్షణకు సాహితీవేత్తలు కృషి చేయాలి. ప్రభుత్వాలు కూడా ఇతోధికంగా నిధులు మంజూరు చేయాలి.

మాతృభాషపై మమకారం ఎక్కువ

ఎస్వీ సుబ్బారావు, కర్ణాటక



మాతృభాష(కన్నడం)పై నాకు మమకారం ఎక్కువ. మాతృభాషా వికాసంతోనే సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి జరగుతుంటుంది. కన్నడ సీమలో మాతృభాష మమకారం ఎక్కువ. సాహితీ సంస్థలు కూడా ఇందుకు కృషి చేస్తుంటాయి. పోటీ పరీక్షలు తెలుగులో నిర్వహించాలి.

సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి

అనిల్ మర్కర్, మహారాష్ట్ర



మాతృభాషాభివృద్ధికి సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి. భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి. మాతృభాషతో వ్యక్తిత్వం పెంపొందుతుంది. మాతృభాష అంటే అమ్మభాష. దానిని నిర్లక్ష్యం చేయొద్దు.

ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

కె.సోమయ్య, తెలంగాణ



మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. దేశ భాషలందు తెలుగు లెస్స కవి మాటలను నిజం చేయాలి. భావి తరాలకు మాతృ భాష ఔన్నత్యాన్ని వివరించాలి. మాతృబాషపై మమకారంతోనే మన సంస్కృతి సంప్రదాయాలు నిలబడతాయి.


తెలుగుపై నిర్లక్ష్యం

- ఆంగ్లంపైనే విద్యార్థుల మోజు.. తల్లిదండ్రులదీ అదే బాట
- పది వార్షిక పరీక్షలో మాతృభాషలో అనుత్తీర్ణులవుతున్న తీరు
- ఏటేటా పెరుగుతున్న సంఖ్య: భాషాపండితుల ఆందోళన

జూలూరుపాడు: దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు వెలుగెత్తి చాటారు. తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అంటూ సినీ కవి సినారె భాష ఔన్నత్యాన్ని వివరించారు. అటువంటి తెలుగు భాష నేడు నిరాదరణకు గురవుతోంది. ఆంగ్లంపై మోజులో నలిగిపోతోంది. ప్రభుత్వాలు కూడా ఆంగ్ల మాధ్యమ పాఠశాలల ఏర్పాటుపై మొగ్గు చూపుతుండటం గమనార్హం. ఏటా 'పది' వార్షిక పరీక్షల్లో విద్యార్థులు తెలుగులో అనుత్తీర్ణులవుతున్న తీరు కలవరపరుస్తోంది.

తెలుగు భాషను కాపాడుకోవాలి

జి.వెంకట్, ఎంఈవో



తెలుగు భాషకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రపంచీకరణ వల్ల తెలుగు భాషకు రోజు రోజుకు ప్రాధాన్యత తగ్గిపోతోంది. అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

ఆంగ్లంపై మోజు ఎందుకు

నాగేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయుడు, బేతాళపాడు



ప్రభుత్వ విధానాలు ఆంగ్ల భాష ప్రాముఖ్యాన్ని పెంపొందించేలా ఉన్నాయి. ఫలితంగా తెలుగు భాష ప్రాధాన్యం తగ్గుతోంది, విచ్చలవిడిగా ఆంగ్ల భాష పాఠశాలల ఏర్పాటుకు అనుమతులివ్వడం వల్ల మాతృభాష నిర్వీర్యం అవుతోంది.



సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణత	అనుత్తీర్ణత(తెలుగు)
2014	33,911	30,193	1009
2015	34,706	26,956	623
2016	34,706	26,956	102
2017(భద్రాద్రి)	34,444	29,898	474

బాధాకరం

ఎండీ.అబ్దుల్‌కరీం

ఎంతో ప్రాముఖ్యత ఉన్న తెలుగు భాష నేడు నిరాదరణకు గురి కావడం బాధాకరం. ఎంతో మంది మహానుభావులు తెలుగు భాష పరిరక్షణకు పాటు పడినప్పటికీ సమాజంలో సంభవించిన మార్పులతో ఆంగ్లానికి ఆదరణకు ఎక్కువవుతోంది.

తెలుగు నేర్పిస్తున్నాం

దొడ్డపనేని వెంకటేశ్వరరావు, బేబీ, అమెరికా



ఏ దేశమేగినా.. ఎందుకాలగిడినా పొగడరా నీ తల్లి భూమి భారతని అనే కవి రచించిన ఈ గేయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి. మన తెలుగు తియ్యదనాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. అమెరికాలో ఉన్న మా కొడుకు, అల్లుడు, కూతురు పిల్లలకు తెలుగు భాషను నేర్పిస్తున్నాం. భాష ఔన్నత్యాన్ని వివరిస్తున్నాం.

తెలుగు గొప్ప భాష

తానా అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి



ఎల్లలు లేని తెలుగే ఎప్పటికీ వెలుగు. అమెరికాలో తెలుగు భాషను పరిరక్షణ కోసం తానా ఆధ్వర్యంలో విశేష కృషి చేస్తున్నాము. తెలుగు ఆన్‌లైన్ డిక్షనరీని తానా ఆధ్వర్యంలో రూపొందించాం. తెలుగు పరిరక్షణ కోసం భారతదేశంలోని తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఓ బహుత్తర కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అమెరికాలోని తెలుగు వారి పిల్లలు తెలుగు పట్ల ఇష్టం కలిగేలా పాఠశాల అనే కార్యక్రమం ద్వారా చేస్తున్నాం. తెలుగు భాషకు విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పేరిట తానా ఆధ్వర్యంలో రెండేళ్ల కోసారి భారతదేశంలో తెలుగు పట్ల విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును ఇస్తున్నాం.

తెలుగు భాషపై ప్రేమను వీడం

బి.సువర్ణరాజు, నార్వే ప్రవాస భారతీయుడు



ఉద్యోగ రీత్యా కుటుంబంతో కలిసి నార్వేలో ఉంటున్నాం. మాకు తెలుగుభాషపై ఉన్న ప్రేమతో ఇంట్లో మా పిల్లలు ఇరువురికి తెలుగు భాష నేర్పుతున్నాము. స్థానిక భాష అయిన నార్వేతో పాటు తెలుగులోను వారు మాట్లాడుతున్నారు. భవిష్యత్తులో సైతం తెలుగు భాషను మరింతగా నేర్చుకునేలా వారిని ప్రోత్సహిస్తాం. మన సంస్కృతి, సంప్రదాయాలను సైతం వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తాం. దేశాంతరాలు దాటినా భాషపై ఉన్న మమకారాన్ని ఎప్పటికీ వీడం



ఆటాడుకుందాం...రా..!

- నేడు జాతీయ క్రీడా దినోత్సవం ● హాకీ విజార్డ్ ధ్యాన్‌చంద్ జయంతి

ఖమ్మం స్పోర్ట్స్: ఆటలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. క్రీడలు భవితను బంగారు మయం చేస్తాయి. మైదానాలు ఆధునిక దేవాలయాలు. పుస్తకాలు మస్తక జ్ఞానాన్ని పెంచితే ఆటలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయి. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లలో పిల్లలు ఆప్ గేమ్‌లతో కాలం గడుపుతున్నారు. వారిని క్రీడా మైదానాలకు మరల్చాల్సిన సమయం ఆసన్నమైంది. లేకుంటే జవసత్వాలు లేని, యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురించిన పనికిరాని తరం వచ్చే ప్రమాదముంది. పిల్లలు బాగా చదువుకోవాలని, ర్యాంకుల పట్టికలో ముందుండాలని తల్లిదండ్రులు ఎంతో తపన పడుతుంటారు. పిల్లలకు ఏమాత్రం తీరిక లేకుండా విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తుంటారు. తమపిల్లలు ఎంతసేపు డాక్టర్లు, ఇంజనీర్లుగా చూడాలనే కోరిక ప్రతీ పేరెంట్‌లోనూ అమితంగా ఉంటుంది. తల్లిదండ్రులు వారిపిల్లలను క్రీడల్లో ప్రోత్సహించకపోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో అరకొరగానే విజయాలు సాధిస్తున్నాం. ఇటీవల జరిగిన రియో ఒలింపిక్స్‌లో 125 కోట్ల జనాభా ఉన్న దేశం కేవలం రెండుపతకాలు సాధించి మన క్రీడల పరిస్థితిని ఎలా ఉందో కళ్లకు కట్టినట్టుగా చూశాం.

నూతన విధానాలు రావాలి

ప్రభుత్వాలు క్రీడల్లో నూతన విధానాలు తీసుకురావాలి. అప్పుడే ప్రపంచ దృష్టిలో మనంపడతాం. పిల్లలకు క్రీడలపట్ల ఆసక్తి ఉన్నా తల్లిదండ్రులు మొగ్గలోనే తుంచి వారికి చదువే చివరి ఆప్షన్‌గా ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటగాళ్ల పిల్లలే కొంతమేర క్రీడ పట్ల ఆసక్తి చూపుతున్నారన్న భావన ఉంది.

ఆట తిండిపెడుతుంది..

పిల్లలు క్రికెట్టు, వాలీబాల్, కబడ్డీ ఆడుతుంటే ఆట ఏమనా తిండిపెడుతుందా అని తల్లిదండ్రులు కన్నెర్ర చేసేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటలు ఆడి ప్రతిభ చూపి విజయంసాధించిన క్రీడాకారులకు ఆ ఆటే అన్నం పెడుతుందనడంలో సందేహంలేదని చెప్పవచ్చు.

జిల్లాలో క్రీడల పరిస్థితి అంతంతే..!

జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేకున్నా.. పరతకాల వేటలో వెనుకంజలో ఉన్నారు. ఒకరిద్దరు తప్ప మిగతవారు ప్రతిభ చూపలేకపోతున్నారు. కారణాలు విశ్లేషించుకుంటే ప్రతిభ గల క్రీడాకారులు పైరవీకారుల వల్ల పైస్థాయికి పోలేకపోతున్నారు. క్రీడల నిర్వాహణలో లోపాలు, క్రీడాసామగ్రి అందుబాటులో లేకపోవడం, తదితర కారణాల వల్ల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపలేకపోతున్నారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన పెంచుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వారంలో ఒకరోజు క్రీడలకు తప్పనిసరిగా ఆడించాలనే నిబంధన తీసకురావలని సీనియర్ క్రీడాకారులు కోరుతున్నారు. వారికి క్రీడలు ఆడే సమయంలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ డ్రస్‌ను ఏర్పాటుచేస్తే విద్యార్థులు క్రీడలపట్ల మక్కువ పెంచుకునే అవకావం ఉంటుందని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఆటలపై ఆసక్తి కల్పించాలి

నాగప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు, గొల్లపాడు, ఖమ్మం రూరల్



చిన్నతనంలోనే ఆటలపై ఆసక్తి కల్పించాలి. పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి ఏదో ఒక ఆట ఆడేవిధంగా ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయాలి. జనాభాలో ప్రథమ స్థానం కోసం పోటీ పడుతున్న మన దేశంలో లెక్కకు మిక్కిలి ప్రతిభావంతులు ఉన్నారు. వారిని గుర్తించి మైదానంలోకి దించితే ఒలింపిక్స్‌లో అగ్రశ్రేణిలో రాణించడం కష్టమేమీకాదు.

పోస్టులు భర్తీచేయాలి

జి.శోభన్, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఏన్కూరు



ప్రభుత్వాలు క్రీడల నిర్వాహణలో సంస్కరలణలు తీసుకు రావాలి. సర్వశిక్ష అభియాన్ కింద ఉన్న పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీచేయాలి. క్రీడల నిర్వహణకు పాఠశాలలకు నిధులు ఇవ్వాలి. విద్యార్థులు పోటీలకు వెళ్లేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలి. ఇరు జిల్లాల్లో 40 పాఠశాలల్లో పీఈ టీలు లేరు. మైదానాల్లో పిల్లలే ఆసక్తితో సొంతంగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

ప్రోత్సహిస్తే ప్రతీ ఇంట్లోను సింధూ, సైనా

వీర రాఘవులు, ఖోఖో అసోసిేషన్ కార్యదర్శి, ఖమ్మం




తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ప్రతీ ఇంట్లోను క్రీడకారులు తయారవుతారు. మార్కులు, క్లాసులో ర్యాంకుకు ఇచ్చే ప్రాధాన్యం ఆటలకు కూడా ఇస్తే పిల్లల భవిత బంగారుమయం అవుతుంది. స్వతహాగా చిన్నారులు ఆటలు ఆడాలని అనుకుంటారు. వారిని ప్రోత్సహిస్తే మట్టిలో మాణిక్యాల్లా వెలుగుతారు.

పల్లె క్రీడాకారులకు ప్రోత్సహమేదీ..?

- దాతలు, తల్లిదండ్రుల ప్రొత్సాహంతోనే నెట్టుకొస్తున్న ఆటగాళ్లు

కొణిజర్ల: పల్లెల్లో అనేక మంది ఆణిముత్యాలు క్రీడల్లో రాణిస్తున్నారు. పాఠశాలల స్థాయిలో జాతీయస్థాయి వరకు వెళ్లిన గ్రామీణ క్రీడాకారులు ఉన్నారు. గ్రామీణస్థాయిలో క్రీడావసతులపై ప్రభుత్వాలు దృష్టిసారించకపోవడంతో వారు వెలుగులోకి రావడం లేదు. మండలస్థాయి పాఠశాలల క్రీడలు నిర్వహించాలన్నా దాతల వైపు ఎదురుచూడాల్సిన దుస్థితి. కొన్ని పాఠశాలలకు క్రీడాస్థలం కూడా లేదు. విద్యార్థులకు ఆడాలని ఉన్నా ఆడుకోలేని పరిస్థితి. పాఠశాలల స్థాయి, మండల, జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహించాలంటే దాతలపై ఆదారపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గాని కరుణించే దాతలు గాని ఇస్తేగాని క్రీడలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో చాలా మందికి క్రీడల్లో పాల్గొనాలనే ఆశ ఉంది. ప్రొకబడ్డీ, క్రికెట్ వంటి పోటీలను టీవీలకు అతుక్కుపోయి చూస్తున్నారు. అదే క్రీడాస్ఫూర్తిని చూపాలని యువత అనుకుంటారు. వారికి మాత్రం గ్రామాల్లో క్రీడలను నిర్వహించే వారు కరవయ్యారు.

ప్రత్యేక క్రీడానిధులు కేటాయిస్తే బాగుంటుంది: పీడీ దొండపాటి



ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడా నిధులను కెటాయిస్తే బాగుంటుందని కొణిజర్ల పీడీ దొండపాటి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. తను కొణిజర్ల పాఠశాల నుంచి విద్యార్థులను జూడో, కరాటే, కబడ్డీ పోటీలకు జాతియ స్థాయి వరకు తీసుకవెళ్లారు. జాతియస్థాయి వరకు వెళ్లిన విద్యార్థులంతా కూడ నిరుపేదలే. పాఠశాలలకు క్రీడలకు సంబందించి నిధులను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరుతున్నారు.

రజక సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా రమేష్

కామేపల్లి: రాష్ట్ర రజక సంఘం తాళ్లగూడెం గ్రామశాఖ అధ్యక్షుడిగా తుపాకుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో సోమవారం జరిగిన సంఘ సమావేశంలో కమిటీని జిల్లా కన్వీనర్ వేములపల్లి వీరయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి యువకులు అవసమని రమేష్‌ను అధ్యక్షుడిగా నియమించామని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి సతీష్‌లతో పాటు 15మందితో కూడిన కమిటీని ప్రకటించారు.

సినిమాలు

● ఆదిత్య	వీఐపీ - 2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	అర్జున్‌రెడ్డి
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	వివేకం
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

● **ఉదయం :** 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)

● **మధ్యాహ్నం :** 12.00, 1.00, 2.30 (బెంగళూరు)

● **సాయంత్రం :** 4.30, 6.00

● **రాత్రి :** 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

● **ఉదయం** 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10

● **విచారణ :** 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

గ్రానైట్ పరిశ్రమలపై జీఎస్టీని ఉపసంహరించాలి

అసోసియేషన్ దీక్షలకు ఎమ్మెల్యేలు సండ్ర, పువ్వాడ అజయ్, ఎంపీ పొంగులేటి మద్దతు ● ఎన్డీ ఆధ్వర్యంలో ర్యాలీ





గ్రానైట్ ఆసోసియేషన్ దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, పువ్వాడ అజయ్‌కుమార్

మామిళ్లగూడెం: గ్రానైట్ పరిశ్రమలపై కేంద్రప్రభుత్వం విధించిన 28శాతం జీఎస్టీని వెంటనే ఉపసంహరించుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య డిమాండ్ చేశారు. గ్రానైట్ యజమానులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే సండ్ర సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన గ్రానైట్ పరిశ్రమపై జీఎస్టీని రద్దు చేసి పాత పద్ధతిలోనే పన్నులు వేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఏలూరి శ్రీనివాసరావు, కేతినేని హరీష్, గొడ్డేటి మాధవరావు, రాయపూడి జైకర్, మందపాటి వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, మన్నేటి నాగేశ్వరరావు, మీగడ రామారావు, వాకదాని కోటి, దుద్దుకూరి సుమంత్, సరిపూడి సతీష్, గోపీచంద్, చాగంటి శ్రీకాంత్ కోలేటి రాధాకృష్ణ ఉన్నారు.

దీక్షలకు ఎంపీ పొంగులేటి సంఘీభావం

టౌన్: జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేస్తూ గ్రానైట్ యజమానులు చేపట్టిన దీక్షలకు సంఘీభావం తెలుపుతున్నట్లు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ధర్నా చౌక్‌లో గ్రానైట్ యజమానులు చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష శిబిరాన్ని సదర్శించారు. జీఎస్టీని రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

ఎల్లప్పుడు సహకారం: ఎమ్మెల్యే అజయ్

గ్రానైట్ పరిశ్రమల యజమానులకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ధర్నా చౌక్‌లో గ్రానైట్ యజమానులు చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష శిబిరాన్ని సదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 28 శాతం జీఎస్టీ గ్రానైట్‌పరిశ్రమలకు గుదిబండగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీపై పునరాలోచించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్డీ నాయకులు

జీఎస్టీని తగ్గించాలి: పోటు రంగారావు

అర్బన్: కేంద్ర ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమపై విధించిన 28 శాతం జీఎస్టీని తగ్గించాలని సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమపై పెద్ద మొత్తంలో పన్ను విధించటం వల్ల మనుగడ ప్రశ్నార్థకం అవుతోందని పేర్నొన్నారు. దీక్షలకు మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

ఎన్డీ ఆధ్వర్యంలో ర్యాలీ

గ్రానైట్ పరిశ్రమపై ప్రభుత్వం మోపిన అదనపు పన్నును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఇఫ్టూ నేతలు సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహిచారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ధర్నా చౌక్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లాప్రధాన కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ.. కేంద్రం విధించిన జీఎస్టీ పన్ను చిన్న పరిశ్రమలను దెబ్బతీస్తోందన్నారు. పన్నుల భారంతో పరిశ్రమలు మూత పడుతున్నందున వాటిలో పని చేసే కార్మికుల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు వై. రామారావు, ప్రధాన కార్యదర్శి విప్లవ్‌కుమార్ , రంజాన్ అలీ, శ్రీను, రామరాజు పాల్గొన్నారు.

ఉద్యమం ద్వారానే సమస్యలు పరిష్కారం

కూనంనేని సాంబశివరావు

మయూరి సెంటర్: ఏ సమస్య అయినా ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జీఎస్టీని నిరసిస్తూ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆమరణ దీక్షా శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రానైట్ పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం విధించిన 28 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి పరిశ్రమలపై విధించిన జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని, లేనిపక్షంలో గ్రానైట్ అసోసియేషన్ నిర్వహించే పాదయాత్రలో సైతం పాల్గొంటారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు, ఎస్‌కే. జానీమియా, బీజీ క్లెమెంట్, గోపాల్, రవి, అశోక్, తాళ్లూరి మధుసూదన్‌రావు, పుసులూరి నరేందర్, మాధవరావు, శ్రీనివాసరావు, రవికుమార్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ రేపు ర్యాలీ



మాట్లాడుతున్న షేక్‌నాగుల్‌మీరా

కలెక్టరేట్: సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ బుధవారం నగరంలో భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలంగాణ గ్రామరెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిం చి వినతి పత్రాన్ని అందజేయనున్నామని అన్నారు. ఈ ప్రదర్శనకు వీఆర్వోలు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ధరావత్ భాస్కర్, ముక్కల శ్రీనివాస్‌రావు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బియ్యం నర్సింహారావు, చీమల నాగేంద్రరావు, బంకా భాస్కర్, గురవయ్య, లాల్‌మియా పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కలెక్టరేట్: కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం (సీపీఎస్) రద్దు చేసి పాత విధానాన్ని అమలుచేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన సామూహిక సమ్మెకు నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది మద్దతును తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ శాఖ ఉద్యోగ సంఘాలు రూపొందించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం ఎన్నెస్పీ ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం ఇంజనీరింగ్ అధికారులు, కార్యాలయం సిబ్బంది ఐక్యంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఏఈఈ జిల్లా అధ్యక్షుడు ఎస్ నవీన్‌కుమార్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వై రాంబాబు, టీఎన్జీవో నాయకులు పి రామయ్య, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎన్ శంకర్, టీఎన్జీవో కేంద్రసంఘం నాయకులు అఫ్జల్‌హసన్ పాల్గొన్నారు.

కేజీబీవీ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

చర్చికాంపౌండ్: కేజీబీవీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గాభవాని, ఖమ్మం మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా మాట్లాడారు. కేజీబీవీ ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలను పెంచాలని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమాదేవి, నాగమల్లేశ్వరరావు, వీరబాబు పాల్గొన్నారు.

కళ్లు తెరిచారు..!

- ఇక అన్ని దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజు
- ప్రస్తుతం ఉన్న ఫీజులు పెంపు
- రేపటి పాలకవర్గ సమావేశంలో తీర్మానం



కార్పొరేషన్: కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయ వనరు దుకాణాల ట్రేడ్ లైసెన్స్‌లే. కానీ ఎప్పుడో పదేళ్ల క్రితం ఖరారు చేసిన ఫీజులను ఇంకా వసూలు చేస్తున్నారు. దీంతో కార్పొరేషన్ భారీగా ఆదాయం కోల్పోతోంది. అంతేగాక ట్రేడ్ లైసెన్స్‌ల వసూళ్లలో కూడా నిర్లక్ష్యం వహించడంతో లక్షలాది రూపాయలు బకాయిలున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ అధికారులు కళ్లు తెరిచారు. ప్రతీ దుకాణానికి ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూలు చేయాలని నిర్ణయించారు. అంతేగాక ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్‌లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వ్యాపారాన్ని బట్టి ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజులు వసూలు చేయాలని నివేదికలు తయారు చేశారు. దీనిని బుధవారం జరిగే కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో ఆమోదించనున్నారు. దీంతో కార్పొరేషన్‌కు ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

ఈ సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాల్సిందే

ప్రతీ దుకాణానికి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయని దుకాణాలు, సంస్థల నుంచి కూడా ఇక నుంచి ఫీజులు వసూలు చేయనున్నారు. గతంలో ఫ్యామిలీ రెస్టారెంట్లకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు ఉండేవి కాదు. ప్రస్తుతం ఏడాదికి రూ. 3వేలు వసూలు చేస్తారు. పెద్ద డయాగ్నస్టిక్ సెంటర్లకు రూ. 5వేలు, చిన్న సెంటర్లకు రూ. 1000 వసూలు చేయనున్నారు. ఆస్పత్రులు, సర్జికల్ గూడ్స్ అమ్మే దుకాణాలకు రూ. 2వేలు, ధాన్యం ఉడకబెట్టే మిల్లుల వారు రూ. 3వేలు ట్రేడ్ లైసెన్స్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. సిమెంటు ఇటుకలు తయారుచేసేవారు కూడా ఇక నుంచి ఏడాదికి ట్రేడ్ లైసెన్స్ కింద రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. ఎయిర్‌కూలర్స్, వాటర్ కూలర్స్, ఫ్యాన్లు అమ్మే షాపులు కూడా రూ. 1000 చెల్లించాలి.

గత ఫీజులు భారీగా పెంపు :

గతంలో ఖరారు చేసిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తక్కువగా ఉండటంతో వాటిని భారీగా పెంచారు. టింబర్ వ్యాపారుల నుంచి గతంలో ట్రేడ్ లైసెన్స్ కింద రూ. 1000 మాత్రమే వసూలు చేసేవారు. ప్రస్తుతం ఆ ఫీజును రూ. 5వేలకు పెంచారు. కోల్డ్‌స్టోరేజీల లైసెన్స్ ఫీజును రూ. 1500 నుంచి రూ. 5వేలు, పెద్ద ఫంక్షన్ హాళ్లకు రూ. 5వేల నుంచి రూ. 10వేలకు పెంచారు. ఫెస్టిసైడ్, పురుగుమందుల దుకాణాలకు రూ. 500 నుంచి రూ. 3వేలకు లైసెన్స్ ఫీజును పెంచారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు పిల్లల సంఖ్యను బట్టి రూ. 2వేల నుంచి రూ. 10వేల వరకు ఏడాదికి ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలు చేస్తారు. రియల్ ఎస్టేట్, కనస్ట్రక్షన్ సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ ఫీజును రూ. 1000 నుంచి రూ. 5వేలకు పెంచారు.

ఏఈఈని ధూషించడాన్ని నిరసిస్తూ జడ్పీలో ధర్నా



ఆందోళన నిర్వహిస్తున్న ఉద్యోగులు

కలెక్టరేట్: నిర్మల్ జిల్లా ఆసిఫాబాద్ క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఏఈఈని అక్కడి ఈఈ రఘువీరారెడ్డి కులంపేరుతో ధూషించి అవమానించడం హేయనీయమని జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఖండించారు. ఈ సంఘటనను నిరసిస్తూ సోమవారం జడ్పీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహంచారు. కులం పేరుతో ధూషించిన ఆ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ సాంబయ్య, డీఈలు నవీన్‌కుమార్, మహేష్‌బాబు, రోషయ్య, రామానుజస్వామి, ఏఈలు రాంబాబు, కృష్ణారావు, వేణుగోపాల్, జయలక్ష్మి పాల్గొన్నారు. ఏఈఈని కులంపేరుతో ధూషించడాన్ని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీ స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ శంకర్ ఖండించారు.

'రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ప్రజా సదస్సులు'

బైపాస్‌రోడ్డు: సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ప్రజా సదస్సులు నిర్వహించనున్నట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం సంఘ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలైన ఖమ్మం, వరంగల్, నల్గొండ, హైదరాబాద్ ప్రజాసదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, పెనుగొండ వెంకట్రావ్, సత్యనారాయణ, రంగరాజు, రమాదేవి, పద్మ, ఉషారాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

'విద్యుత్ అమరుల ఆశయాన్ని కొనసాగిస్తాం'



సంతాప సభలో ఎన్డీ నేతలు

అర్బన్: విద్యుత్ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరుల ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ ఎం ఎల్ (ఎన్డీ) నేతలు అన్నారు. సోమవారం నగరంలోని ఎన్డీ కార్యాలయంలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో అఖిల భారతరైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యుత్ ఉద్యమం ప్రజాపోరాట చరిత్రలో నెత్తుటి సంతకం అని అభివర్ణించారు. ప్రపంచ బ్యాంకుకు దడ పుట్టించేవిధంగా ప్రజల తరుపున సాగిన మహోద్యమం అని అన్నారు. విద్యుత్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్ పోరాటాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, ఝాన్సీ, మంగతాయి, జగన్, సుభాన్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఈవోఆర్‌డీ నజ్మాసుల్తానా

రఘునాధపాలెం: రఘునాధపాలెం ఈవోఆర్‌డీ నజ్మాసుల్తానా సోమవారం విధుల్లో చేరారు. ఈ వేసవిలో వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె చికిత్స పొందుతూ నాలుగు నెలలపాటు విశ్రాంతి తీసుకుని సోమవారం విధుల్లో చేరారు. ఆమె స్థానంలో ఇన్‌చార్జ్‌గా కార్యదర్శి రాజేశ్వరి బాధ్యతలు నిర్వర్తించారు.

'అక్షర ఖమ్మం' పోస్టర్ ఆవిష్కరణ

క్రైం: అక్షర ఖమ్మం కార్యక్రమ పోస్టర్‌ను పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ సోమవా రం ఆవిష్కరించారు.. సెప్టెంబర్ 8వ తేదీన జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా వైబ్రాంట్ కలాం ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వైబ్రాంట్ కలాం ఇండియా సంస్థ ప్రతినిధులు రవితేజ, విజయ్ చౌదరి, శ్రీను, నాగేశ్వరరావు, సైదారావు, రఘు, మోహన్, భాస్కర్, రవి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ

కిరోసిన్ హాకర్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్షుడిగా ఖాజామియా

కలెక్టరేట్: జిల్లా కిరోసిన్ హాకర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి యలగంధుల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి లక్ష్మణ్ మాటాడారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్ ఖాజామియా, కార్యదర్శిగా షేక్‌ఖాసీం, కోశాధికారిగా షేక్ ఉస్మాన్, ఉపాధ్యక్షులుగా వీరభద్రయ్య, షేక్ జానిమియా, నర్సింహారావు, ఇసాక్, గోవర్ధన్, వెంకట్‌తో పాటు గౌరవ అధ్యక్షుడిగా ఎలగంగ సత్యనారాయణను, సలహాదారునిగా షేక్ మదార్‌ను ఎన్నుకున్నారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహం వద్ద నాలుగో రోజైన సోమవారం పూజలు నిర్వహిస్తున్న సిబ్బంది

'చదువుతోపాటు ఆటలపై దృష్టిసారించాలి'

మయూరిసెంటర్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పైన దృష్టిసారించాలని, అప్పుడే ఒత్తిడికి దూరమై చదువు వంట పడుతుందని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని పాండురంగాపురంలో జడ్పీఎస్ హైస్కూల్‌లో జరుగుతున్న కార్పొరేషన్ లెవల్ క్రీడల పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, ఆకుల మూర్తి, ఏఎంసీ ఛైర్మన్ కృష్ణ, కీసర పద్మజారెడ్డి పాల్గొన్నారు.

తుమ్మలను పరామర్శించిన పొన్నెకల్ సర్పంచ్

కామేపల్లి: అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పొన్నెకల్ సర్పంచ్ బాణోత్ శంకర్‌నాయక్ సోమవారం హైదరాబాద్‌లో కలిసి పరామర్శించారు. తుమ్మల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.త్వరగా కోలుకోని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాం క్షించారు.



శంకర్‌నాయక్‌తో మాట్లాడుతున్న తుమ్మల

మార్కెట్‌లోకి పోర్టర్ 700 వాహనం

సాంస్కృతికం: పియాజియో (ఆపే) ఆటో అధీకృత డీలర్ భారత్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నూతనంగా ప్రవేశ పెట్టిన నాలుగు చక్రాల నూతన 'పోర్టర్ 700' వాహనాన్ని సోమవారం ఖమ్మం మార్కెట్‌లోకి పంజాబ్ నేషనల్ బ్యాంకు సీనియర్ మేనేజర్ స్వర్ణమాలతి ఆవిష్కరిం చారు. నగరంలోని భారత్ ఆటోటెక్ (ఆపే) షోరూంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ వాహనం 652 సీసీ డీజిల్ ఇంధనంతో లీటరుకు 26 కిలోమీటర్ల మైలేజీ వస్తుందన్నారు. 700 కేజీల పేలోడ్ సామర్థ్యం కలిగిన ఈ వాహనం నాలుగు రంగుల్లో లభ్యం అవుతుందని, సులభ ఫైనా న్స్ సదుపాయం ఉందని భారత్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కేసా శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫియా జియో సేల్స్ హెడ్ గురు రూపేంద్ర నాథ్, షోరూం మేనేజర్ కే. జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

జర్నలిస్టుకు ఎంపీ పొంగులేటి చేయూత

టౌన్: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధప డుతున్న నిరుపేద జర్నలిస్టు వంగూరి నాగే శ్వరరావు వైద్యానికి ఎంపీ పొంగులేటి శ్రీని వాసరెడ్డి సోమవారం ఆర్థికసాయం చేశారు. వ్యాధి నయం అయ్యేంతవరకు తన పరిధిలో ఏ సాయం చేయాలన్నా ముందుంటానని హామీనిచ్చారు. జర్నలిస్టు వంగూరి నాగేశ్వర రావు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారో గ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేకపోయారు. ఈ విషయాన్ని టీయూ డబ్ల్యూజే నేతలు ఇటీవల ఎంపీ శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందిం చిన ఎంపీ రూ. 50వేలు ఆర్థికసాయం ప్రక టించారు. ఆ మేరకు సోమవారం తన ట్రస్టు ద్వారా రూ. 50వేల చెక్కును నాగేశ్వరరావు కుటుంబానికి అందజేశారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారా యణ, సయ్యద్, ఇస్మాయిల్ ఎంపీకి కృతజ్ఞ తలు తెలిపారు.



చెక్కు అందిస్తున్న ఎంపీ పొంగులేటి

ఆ పనికి అగచాట్లే..

- కార్పొరేషన్‌లో మరుగుదొడ్లు లేవు..
- ఇబ్బందుల్లో ఉద్యోగులు

కార్పొరేషన్: అందరికీ నీతులు చెప్పే ఒక పెద్దమనిషి... తాను నీతులు పాటించనట్టు ఉంది ఖమ్మం కార్పొరేషన్ వ్యవహారం... స్వచ్ఛభారత్ పేరుతో నగరాన్ని హోరెత్తిస్తున్న అధికారులు తమ కార్యాలయంలో టాయ్ లెట్లు లేకపోయినా పట్టించుకోవడం లేదు. రాష్ట్రప్రభుత్వం నుంచి రూ. 100 కోట్లు వస్తు న్నాయని, పలు అభివృద్ధి పనులు చేపడతా మని ప్రణాళికలు తయారు చేస్తున్న కార్పొరే షన్ అధికారులు తమ సొంత కార్యాలయం గురించి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. కార్పొరేషన్ కార్యాలయంలో టాయ్ లెట్లు లేకపోవడంతో ముఖ్యంగా మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పురుష ఉద్యోగులు అత్యవసరం అయితే బహిరంగ ప్రదేశాలకు వెళ్లే పరిస్థితి. బహి రంగ మలమూత్ర విసర్జనలు చేస్తే జరి మానా విధిస్తామని మేయర్, కమిషనర్ పదే పదే ప్రకటనలు ఇస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో టాయ్‌లెట్లు నిర్మించలేదు. అక్కడ ఉద్యోగులకు జరిమానాలు విధిస్తారా ? అని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కార్పొరేష న్‌లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, విద్యుత్తు తదితర విభాగాలు న్నాయి. ఆయా విభాగాలు, అలాగే ఇన్‌వార్డు సెక్షన్, ఇంకా ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్, అలాగే మెప్మా... ఆయా విభాగాల్లో ఔట్‌సోర్సింగ్‌తో కలిపి సుమారు 150 మంది ఉద్యోగులు పని చేస్తుంటారు. మొత్తం ఉద్యోగుల్లో సుమారు 50 మందికిపైగా మహిళా ఉద్యోగులు ఉంటారు. ఖమ్మం కార్పొరేషన్‌లో పెద్దఎత్తున ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నా వారికి టాయ్‌లెట్ సౌకర్యం లేకపోవడం గమనార్హం. పెద్దస్థాయి ఉద్యోగి సైతం టాయ్‌లెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ ఘోరం. ఖమ్మం కార్పొరేషన్‌లో పరిస్థితి ఎంత ఘోరంగా ఉందంటే విద్యుత్తు విభాగం వెనుక ఉన్న ఖాళీస్థలాన్ని టాయ్‌లెట్‌గా ఉపయోగించా ల్సిన పరిస్థితి. నగర మేయర్ డాక్టర్ జి. పాపాలాల్ ఖమ్మం కార్పొరేషన్‌లో టాయ్ లెట్లు నిర్మాణం చేపడతామని గతంలో ప్రక టించారు. అయినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా మేయర్, కమిషనర్ తమ కార్యాలయంలో టాయ్‌లెట్ల నిర్మాణంపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.





ఉద్యోగులు, ప్రజలు మూత్రశాలగా ఉపయోగించుకుంటున్న స్థలం...

'సాక్షరభారత్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి'



వినతిపత్రం అందిస్తున్న సాక్షరభారత్ సిబ్బంది

కామేపల్లి: జిల్లాలో సాక్షరభారత్ సిబ్బంది సమస్యలు పరిష్కారించాలని కోరుతూ సాక్షరభారత్ మండల కో ఆర్డినే టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జడ్పీటీసీ సభ్యుడు మేకల మల్లిబాబుయాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే అధికారులకు సాక్ష రభారత్ సిబ్బంది అందుబాటులో ఉండాలి, కానీ సమస్యల పరిష్కారంలో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

మయూరిసెంటర్: బీసీ కార్పొరేషన్ కిం ద మంజూరైన రుణాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సో మవారం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్య క్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్ ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మద్దిశెట్టి సామేల్ మాట్లా డారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకటనర్సయ్య, సంపసాల వరదరాజు, వీరరాజు, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	38
వంకాయ	40
బెండకాయ	20
పచ్చిమిర్చి	30
కాకరకాయ	30
బీరకాయ	34
సొరకాయ	15
దొండకాయ	24
పొట్లకాయ	30
దోసకాయ	26
చిక్కుడు	50
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	26
ములక్కాయ(1)	5
ఆలుగడ్డ	16
చామగడ్డ	34
క్యారెట్	60
బీట్‌రూట్	32
ముల్లంగి	40
కంద	60
బీన్స్	50
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	30

- ఖమ్మం స్పోర్ట్స్

కన్నుల పండువగా సహస్ర జ్యోతిర్లింగార్చన





కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చన, చందమామ అపార్ట్‌మెంట్‌లో దీపోత్సవం

సాంస్కృతికం: నగరంలోని కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ సమితి, 4 వీలర్స్ మెకా నిక్ ఫీల్డ్ వర్కర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సామూహిక సహస్ర జ్యోతిర్లింగార్చనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు పెద్దఎత్తున ఈ జ్యోతిర్లింగార్చనలో పాల్గొ న్నారు. ఉదయం శ్రీలక్ష్మీ గణపతి మృత్యుం జయ హోమం జరిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహంకాళి మల్లిఖార్జున్, రవి, తారక్‌నాథ్, వెంకటరెడ్డి, సభ్యులు పాల్గొ న్నారు. అలాగే నగరంలోని చందమామ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద 1011 దీపాలతో దీపోత్సవం నిర్వహించారు.

ఆత్మహత్యల నివారణపై
కరపత్రం ఆవిష్కరణ

టౌన్: వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆత్మహత్య నివారణ దినోత్స వాలకు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. కొండల్‌రావు సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆత్మహత్యల నివారణా సంస్థ భారత జాతీయ ప్రతినిధి డాక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 'ఒక్క నిమిషం ఆలోచించుకో... జీవితాన్ని మార్చుకో' అనే నినాదాన్ని ఆరోగ్య సంస్థ ప్రకటించింద న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ వో మాలతి, డీఎంవో డాక్టర్ రాంబాబు, సైక్రి యాట్రిస్ట్ కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ ఖమ్మం కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేపటినుంచి గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

ఖమ్మం రూరల్: గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఈ నెల 30వ తేదీ నుంచి సామాజిక తనిఖీ నిర్వహిస్తామని ఎంపీపీ లలిత తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సర్పంచ్‌లు, అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2016 జూన్ 1వ తేదీ నుంచి 2017 జూన్ 30వ తేదీ వరకు జరిగిన ఉపాధి పనులపై తనిఖీ నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, అధికారులు తనిఖీ బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ ప్రభాకర్, ఏపీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేపు నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశం

హాజరుకానున్న మంత్రి తుమ్మల • టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బేగ్

ఖమ్మం రూరల్: పాలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బుధవారం ఖమ్మం రూరల్ మండలం, పెద్దతండాలోని రాంలీల ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్టు టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బుడాన్ బేగ్ సోమవారం తెలిపారు. సోమవారం ఫంక్షన్ హాలుని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకోసం నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారన్నారు. ఆత్మ ఛైర్మన్ మల్లారెడ్డి, నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బేగ్

లక్ష్యాన్ని సాధించాలి

• రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్

నేలకొండపల్లి: విద్యార్థులు చదువుపై శ్రద్ధపెట్టి లక్ష్యాన్ని సాధించాలని ఖమ్మం రూరల్ ఏసీపీ కొల్లు సురేష్‌కుమార్ విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం నేలకొండపల్లిలో భక్తరామాదాసు సర్వీస్ సొసైటీ, విద్యాశాఖ ఏన్నారై ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో జరిగిన యూత్ మోటివేషన్, మెగా హిప్నటిజం ప్రదర్శన కార్యక్రమంలో ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల విద్యాధికారి పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగిన సభలో ఏసీపీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఐదు పాయింట్లను గుర్తుంచుకోవాలంటూ విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, దానిపై స్పష్టత ఉండాలన్నారు. ఏ లక్ష్యం లేకపోతే జీవితంలో విజయం సాధించలేమన్నారు. ప్రతి ఒక్కరూ తమపై తమకు పూర్తి నమ్మకం కలిగి ఉండాలని, నమ్మకం బలంగా ఉంటే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చన్నారు. ప్రతి విషయాన్ని సానుకూలంగా చూసే దృక్పథం కలిగి ఉండాలన్నారు. కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా ఉంటుందని, అందుకు ఉదాహరణ తన జీవితమేనన్నారు. అనంతరం సైకాలజిస్టు హిప్నో కమలాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 45 నిమిషాలు చదివిన అనంతరం కొంత గ్యాప్ ఇవ్వాలన్నారు. మధ్య, మధ్యలో గ్యాప్ ఇస్తూ చదువుతుంటే చదివిన దాన్ని మెదడు చురుగ్గా అందుకుంటుందన్నారు. అందుకు ఉదాహరణగా విద్యార్థులకు బీఈఎం(బిగినింగ్, మిడిల్, ఎండింగ్) సూత్రాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్రం, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చా రఘుపతిరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్‌రావు, కొత్తా జనార్ధన్‌రావు, నెల్లూరి వీరబాబు, కోశాధికారి భవనాసి దుర్గారావు, వాసం లక్ష్మయ్య, పొన్నగాని శ్రీను,వల్లంచెట్ల భాస్కర్‌రావు, ఎన్నారై పెందుర్తి రవి వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ సురేష్‌కుమార్, హాజరైన పాఠశాలల, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు

టీడీపీ నాయకుడి మృతికి సండ్ర సంతాపం

కూసుమంచి: మండలంలోని నేలపట్లకి చెందిన టీడీపీ నాయకుడు జూలూరి వెంకన్న మృతిపట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంతాపం తెలిపారు. సోమవారం గ్రామానికి వచ్చిన వెంకటవీరయ్య మృతుడు వెంకన్న ఇంటికి వెళ్లిమృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులతో మాట్లాడుతు అండగా ఉంటామంటు హామీ ఇచ్చారు. సండ్ర వెంట పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్వర్ణకుమారి, మండల అధ్యక్షులు జర్పుల శ్రీను, ప్రధాన కార్యదర్శి మందపల్లి కోటేశ్వరరావు. పలువురు పార్టీనాయకులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

వైద్యశాలలో ఖాళీలు భర్తీ చేయాలి: పీవైఎల్

నేలకొండపల్లి: మండల వైద్యశాలలో ఖాళీగా ఉన్న వైద్యులు, ఏఎన్ఎంల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పీవైఎల్ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపై పుల్లయ్య, శ్రీనివాస్, అబ్దుల్‌రహీం, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం సర్పంచ్ దేవళ్ల జ్యోతిని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ మానెటరింగ్ కమిటీ సభ్యుడు నాగటి రాయప్ప డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలాయపాలెంలో సర్పంచ్ జ్యోతితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగురవేయనీయకుండా అడ్డుకున్న వీఆర్వో సత్యనారాయణ, అతనికి సహకారం అందించిన ఉపసర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలన్నారు. జరిగిన అన్యాయంపై డీజీపీ, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ మానెటరింగ్ కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రం, లంబాడా హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి భద్రునాయక్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి: యూటీఎఫ్

తిరుమలాయపాలెం: ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడు పద్మనాభుల రవికుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేశారు. సోమవారం మండల కేంద్రంలో యుటీఎఫ్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో యుటీఎఫ్ మండల కార్యదర్శి రవికుమార్, కే. ఉప్పలయ్య, జయశ్రీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

కూసుమంచి: తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ఫిర్యాదుదారుల కోసం హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈహెల్ప్‌డెస్కను తహసీల్దార్ కృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాణీలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఇతర సమస్యల నిమిత్తం వచ్చే దరఖాస్తుదారులకు సేవలు అందిస్తారన్నారు. ఈహెల్ప్‌డెస్క్‌లో వివరాలు అందించే నిమిత్తం ఒక వీఆర్‌వోను ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విద్యాచందన, ఆర్ఐలు లక్ష్మణ్, నర్సమంబ, పీఆర్ఏఈ రామకృష్ణ తదితరులు ఉన్నారు.


హెల్ప్‌డెస్క్ ప్రారంభిస్తున్న తహసీల్దార్ కృష్ణ

నంద్యాలలో గెలుపుతో టీడీపీ సంబురాలు

ఖమ్మం రూరల్: ఆంధ్రాలోని నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవడంతో ఖమ్మం రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్యానాయక్ ఆధ్వర్యంలో సోమవారం సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో టీడీపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగేశ్వరరావు, వెంకటేష్, మల్లాచారి, సుందర్ రాంరెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీను, మల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల మండలంలోని కేశ్వాపురం, జక్కేపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మతాబులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధే టీడీపీని గెలిపించిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామిని శ్రీనివాసరెడ్డి, యానాల చినలింగారెడ్డి, నిమ్మల రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్‌చేస్తున్న రూరల్ టీడీపీ నాయకులు

పాలేరు పాతకాల్వ పనుల్లో అవినీతిని రుజువు చేస్తాం

• టీడీపీ నాయకుల సవాల్

నేలకొండపల్లి: పాలేరుపాత కాల్వకు లైనింగ్ పనుల్లో అవినీతిని రుజువు చేస్తామని , లైనింగ్ పనుల్లో నాణ్యత కొరవడిందని, కంకర తేలిందని తెలుగుదేశం మండల నాయకులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం నేలకొండపల్లిలో మండల ఉపాధ్యక్షుడు గోగినేని సీతారామారావు ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకుడు నూక హనుమంతరావు, మండల కార్యదర్శి నలమాస మల్లయ్య మాట్లాడుతూ లైనింగ్ పనులు పూర్తి నాసిరకంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి నినాదంతో టీఆర్‌ఎస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. పనుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేదన్నారు. పాలేరు పాతకాల్వ కింద రైతులు ఇప్పటికే ఒక పంటను త్యాగం చేశారని, లైనింగ్ పనులు పూర్తి అయ్యాయని చెపుతున్న నాయకులు వెంటనే కాల్వకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాల ఏర్పాటులో పారదర్శకత పాటించాలని, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారికి రైతు సంఘాల్లో ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాలు మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకురాలు స్వర్ణకుమారిని విమర్శించే స్థాయి, నైతికత టీఆర్‌ఎస్ నాయకులకు లేదన్నారు. సమావేశంలో మండల ప్రచార కార్యదర్శి తాటికొండ నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు గోగినేని సీతారామారావులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు